ఇండో-చైనాపై జరిగే ఒప్పందాన్ని అమెరికా గౌరవిస్తుందని అధికార ప్రకటన —6 వ పేజీ

ఆంధ్రపత్రిక

స్కూల్‌ఫైనల్ పరీక్షల సప్లిమెంటరీ జాబితా: త్వరలో ప్రకటన: విద్యామంత్రి హామీ —3 వ పేజీ

THE ANDHRA PATRIKA · MADRAS. సంపుటం 41. సంచిక 108 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO మంగళవారం 20-7-1954 Reg. No.M. 11186 పేజీలు వెల 1 అణా.

రాష్ట్రవార్షికోత్సవంనాడు నందికొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన

వెంకటేశ్వర విశ్వకళాపరిషత్తు బిల్లుకు రేపోమాపో రాష్ట్రపతి ఆమోద ముద్ర

ప్రాజెక్టుల నిర్మాణం

రిటైరైన ఇంజనీర్ల సమీకరణ యత్నం

నికిందరాబాదు, జూలై 19: ఇంజనీరింగ ప్రాజెక్టులకు సంబంధించిన పెద్దపెద్ద అంశాలను శాస్త్రీయమైనపద్ధతిని పద్యంగా నిర్వహించి కొనసాగించే ఉద్దేశ్యంతోనూ, పబ్లిక్ వర్క్సు శాఖ పనిపాటల నైపుణ్యాన్ని పెంపొందించడానికి తగిన సలహాలు పొందే కలంపుతోనూ విశ్రాంతిగోన్న ఇంజనీర్లసంస్థ కొత్త దానిని ఏర్పాటుచేసే యత్నం పెద్దగా జరుగుతున్నది. ఈ సందర్భంలోనే, పబ్లిక్ వర్క్సు మంత్రి మేల్కోటేగారి ముదలియారుకు చీఫ్ ఇంజనీయరు డి. వి. రావుగారు నిన్నటి దినం రిటైరైన ఇంజనీయర్ల సమావేశ మొకటి జరిపారు.

గుంటూరులో నూతన టెలిగ్రాఫ్ కార్యాలయం

గుంటూరు, జూలై 19. ఇటీవల నూతన టెలిగ్రాఫ్ కార్యాలయానికి ఈమధ్యాహ్నం శ్రీ పి. ఎం. గన్‌సల్వాస్ ప్రారంభోత్సవంచేశారు. స్వార్థాన్ని మించినది ప్రజాసేవయని వుద్యోగులుగుర్తించాలని కొనియాడారు. తమ పూర్వం ప్రకటించిన పోస్టుమెంటల్ టెలిగ్రాఫ్ కార్యాలయం అవసరమయినదనీ శ్రీ సల్వాస్ తమప్రసంగంలో అన్నారు. ఈడిపార్టుమెంటును అప్పగించిన హెడ్ పోస్టుమాస్టరు శ్రీ ఎం. పి. కుప్పుస్వామి అయ్యరుగారు తమ పూర్వం ప్రకటించారు. శ్రీ టి. ఎస్. సుందరరావుగారు వందనము లర్పించారు. (స్వ. వి.)

ఢిల్లీలో చర్చలు జరిపివచ్చిన ఆర్థిక మంత్రి విశ్వనాథంగారి ప్రకటన

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కర్నూలు, జులై 19:

శ్రీ వెంకటేశ్వర కళాపరిషత్తు బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం వచ్చినట్లే, రేపో మాపో ఉత్తరువులు చేతికి అందవచ్చు అని ఆర్థికమంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ఈవేళ యిక్కడ జరిగిన పత్రికావిలేఖరుల సమావేశంలో అన్నారు.

విశ్వనాథంగారు యీవేళనే ఢిల్లీ నుంచి ఇక్కడికి తిరిగివచ్చారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వకళాపరిషత్తు బిల్లుకు రాష్ట్రపతి అనుమతి యిచ్చారా అని ప్రశ్నించగా ఆర్థికమంత్రి పై సమాధానం చెప్పారు.

ఈ విశ్వవిద్యాలయం గురించి భారతి ప్రభుత్వంవారు గ్రాంటు ఇవ్వనున్నారా అని అడిగగా "ఆ ప్రశ్న విశ్వవిద్యాలయం ప్రారంభమయిన తరువాతి విషయం" అని అన్నారు విశ్వనాథంగారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం బిల్లుకు భారతిప్రభుత్వంవారు మార్పులు ఏమీ సూచించలేదని కూడా ఆర్థికమంత్రి చెప్పారు. విశ్వవిద్యాలయం యేర్పడిన తరువాత అనుభవాన్ని బట్టి అవసరమయిన మార్పులూ, మార్పులూ చేసుకోవచ్చునని కూడా సూచించారు.

నికిందరాబాద్ విలేఖరుల గోష్ఠిలో ప్రకటన

నికిందరాబాదు, జూలై 18: ఆంధ్రరాష్ట్రసభ అంగీకరించిన శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ బిల్లు ఒకటి రెండురోజుల్లోనే రాష్ట్రపతి ఆమోదముద్ర పొందనున్నదని ఆర్థికమంత్రి తెన్నేటి విశ్వనాథంగారు ఇవాళ ఇక్కడ యు. పి. ఐ. విలేఖరితో మాట్లాడుతూ చెప్పారు.

విశ్వనాథంగారు న్యూఢిల్లీ నుంచి కర్నూలు వెడుతూ, మార్గమధ్యంలో ఇక్కడ కొన్ని గంటలసేపు ఆగారు. మేజరు ప్రాజెక్టులను పంచవర్ష ప్రణాళికలో చేర్చే విషయమై తాము ప్రధానిని హామీతో మాట్లాడినట్లు ఆయన చెప్పారు. ప్రథమ పంచవర్ష ప్రణాళికలోనే నందికొండ ప్రాజెక్టును చేర్చే విషయమై ప్లానింగు కమిషనువారు అనుకొన్నంత కంటె తొందరగానే ప్రకటన చేయగలరన్న ఆశాభావాన్ని గూడా ఆయన వెల్లడించారు.

కర్నూలులో విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన పూర్వాంగ చర్యలన్నీ ముగిసిపోయినట్లు కూడా ఆయన తెలియజేశారు.

విశ్వనాథంగారు హైదరాబాదు ముఖ్యమంత్రి రామకృష్ణరావు గారినీ, పబ్లిక్ వర్క్సు మంత్రి డాక్టర్ జి. యన్. మేల్కోటేగారినీ ఇవాళ కలుసుకొన్నారు. రాత్రి రైలులో కర్నూలుకు వెళ్ళారు.

సమితిలో ఉభయ చైనాలకు స్థానం

న్యాయవిరుద్ధం కాదని అభిప్రాయం

న్యూయార్కు, జూలై 18: సమితిలో జాతీయచైనాకు, కమ్యూనిస్టుచైనాకు సభ్యత్వం వుండటంలో న్యాయసూత్రరీత్యా విరోధం ఏమీలేదనీ అమెరికా సమితి వ్యవహారాల కార్యదర్శి జేవిడ్ కింగ్ నేడు వ్యక్తంచేశారు.

చైనా భద్రతాసంఘంలో ప్రవేశించకుండా అమెరికా వీటో వుపయోగించి అరికట్టవచ్చు; అయితే సమితిలో ప్రవేశించకుండా వీటో పనిచేయదు. సమితిలో ఇతర సభ్యరాజ్యాలు 2/3 వంతులు ఓటుచేస్తే కమ్యూనిస్టుచైనాకు అందులో ప్రవేశం లభిస్తుంది.

ఆర్థిక మంత్రి విశ్వనాథంగారి ఆశాభావం: సాంకేతిక సంఘంవారి పరిశీలన పూర్తి అయిందని ప్రకటన

త్వరలోనే ప్లానింగ్ కమిషన్ ఆమోదం

[ఆంధ్రపత్రిక విలేఖరి]

కర్నూలు, జూలై 19: "నందికొండ ప్రాజెక్టు గురించి సాంకేతిక సంఘంవారి పరిశీలన పూర్తి అయింది. దానిని వారు "దాదాపు రెండవ ఉత్తమ ప్రాజెక్టుగా" కూడా పేర్కొన్నట్లు తెలుస్తున్నది. ప్లానింగు కమిషన్‌వారి ఆమోదం కూడా త్వరలో రాగలదని ఆశించవచ్చును. ఏమయినా ఆంధ్రరాష్ట్ర అవతరణ దిన వార్షికోత్సవం అక్టోబరు ఒకటవ తేదీ నాటికి నందికొండ ప్రాజెక్టు పునాది రాయి వెయ్యాలని ఎంతో కుతూహలపడుతున్నాము", అని ఆర్థికమంత్రి తెన్నేటి విశ్వనాథంగారు అన్నారు.

ఢిల్లీనుంచి విశ్వనాథంగారు ఇవాళ్ళ ఇక్కడికి తిరిగివచ్చారు. ఢిల్లీలోఉన్న పదిరోజులలో వారు ఆంధ్రరాష్ట్రమునకు సంబంధించిన పలు సమస్యలను గురించి భారత ప్రభుత్వంవారి వివిధ శాఖల అధికారులతో సంప్రదింపులు జరిపారు. రాష్ట్రపతినికూడా దర్శించారు.

నందికొండ ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే ఖర్చులో ఆంధ్రరాష్ట్రానికి 74 కోట్లు ఖర్చు అవుతుంది. మొత్తం కాలవపొడుగు 276 మైళ్లు. ఈ ప్రాజెక్టు వలన కొత్తగా నాలుగు లక్షల తొంభయివేల ఎకరాల పల్లం, తొమ్మిదిలక్షల ఎనభయిఒక్కవెయ్యి ఎకరాల మెరకా సాగు అవుతుంది. ఈ ప్రాజెక్టు ప్రారంభించినప్పటినుంచి పన్నెండు సంవత్సరాలలో రెండు లక్షల నలభయిఅయిదువేల టన్నుల ఆహారధాన్యాలు పండుతయి.

భారతప్రభుత్వంవారు మనకు కొత్తగా గ్రాంటు ఇస్తున్నారా అని అడిగగా "అప్పుడప్పుడు దఫాల వారీగా ఇస్తూవుంటారు. పుచ్చుకొంటూవున్నాము. ఇప్పుడు కొత్తగా యేమీ ఇవ్వలేదు" అని విశ్వనాథంగారు అన్నారు.

జాతీయ ప్రణాళిక రుణంనుంచి ఆంధ్రరాష్ట్రానికి వాటా యే మైనా నిర్ణయించారా అని ప్రశ్నించగా" జాతీయ ప్రణాళిక రుణంనుంచి వాటా అనటూ యేమీలేదు. రాష్ట్రాలు విధిగా రుణం సేకరించవలసిన అవసరంలేకుండా భారతిప్రభుత్వం వారే ప్రజారుణంద్వారా ధనం సేకరిస్తున్నారు. అవసరాలనుబట్టి రాష్ట్రాలకు వారే సహాయం చేస్తూఉంటారు. సెప్టెంబరు ముప్ఫయివరకూ జాతీయ ప్రణాళిక రుణం స్వీకరించనున్నారని తెలిసింది. అప్పటికి మన రాష్ట్రంలోకూడా పనులు ఎక్కువ కావచ్చును" అని ఆర్థికమంత్రి చెప్పారు.

బళ్లారి పాలిటెక్నిక్

ఆంధ్రకు సగం సీట్లు

మైసూరు, జూలై 17: బళ్లారి పాలిటెక్నిక్ కేంద్రంలో ఆంధ్ర విద్యార్థులకు నూటికి 50 వంతున సీట్లను యివ్వటానికి మైసూరు ప్రభుత్వంఅంగీకరించింది.(స్వ.వి.)

పర్షియా నూనె విక్రయంపై 40 ఏళ్ల ఒప్పందం

పరిహారంపై కూడా త్వరలో సమాధానం

టెహ్రాన్, జులై 18: ఇరాన్ తాలూకు నూనెను ప్రపంచ నిపుణులలో పెట్టడాన్నిగూర్చి ప్రపంచ నూనె కన్‌సార్టియంకు తమకు మధ్య నూత్రితః ఒప్పందం కుదిరినట్లు ఇరాన్ ఆర్థికమంత్రి డా॥ అలీ అమీన్ ప్రకటించారు.

పోతే ఇక ఇరాన్ నూనె గనులను జాతీయం చేసినందుకు బ్రిటిష్ కంపెనీకి చెల్లించవలసి వున్న పరిహారాన్ని గురించి మాత్రం ఒప్పందం కుదరవలసివుంది. ఇది గూడా ఒకటి రెండు రోజుల్లో తేలిపోగలదని డా॥ అమీనీ భావిస్తున్నారు.

ఇప్పుడు ఇరాన్ నూనెను ప్రపంచ నిపుణులలో ఎక్కించడానికి చేతులు కలిపిన కంపెనీలు ఇవి (1) ఆంగ్లో-ఇరానియన్ నూనె కంపెనీ (2) రాయల్ డచ్ షెల్ కంపెనీ (3) కంపెనీ ఫ్రాన్సేజ్ పెట్రోల్ (4) సికోనీ వ్యాక్యూమ్ ఆయిల్ కంపెనీ (5) స్టాండర్డు ఆయిల్ కంపెనీ, (న్యూజెర్సీ) (6) స్టాండర్డు ఆయిల్ (కాలిఫోర్నియా) (7) గల్ఫ్ ఆయిల్ కంపెనీ (8) టెక్సాస్ ఆయిల్ కంపెనీ. ఇందులో చాలాభాగం అమెరికన్ కంపెనీలు, మిగిలినవి డచ్చి, ఇంగ్లీషు, ఫ్రెంచి నూనె కంపెనీలు. ఈ కంపెనీలతో ఇరాన్ తన నూనె అమ్మకాన్ని గురించి పాగిస్తున్న సమాలోచనలు ఇప్పుడు అంతం అయినాయి. యిక అంతర్జాతీయ న్యాయవేత్తలు, ఆర్థికవేత్తలు కూర్చుని, ఈ ఒప్పందాన్ని వ్రాస్తారు. ఈ రచన ఒక 4, 5 రోజులు పడుతుంది. ఈ ఒప్పందాన్ని అనుసరించి, ఈ కంపెనీలు ఒప్పందం కుదరిన ఈ సంవత్సరంలో 13 మిలియన్ల టన్నులు, రెండో సంవత్సరంలో 20 మిలియన్ల టన్నులు, మూడో సంవత్సరం 27 మిలియన్ల టన్నులు నూనెను అమ్ముతాయి. ఈ ఒప్పందం జీవితం 40 సంవత్సరాలు. ఇందులో మొదటి 30 సంవత్సరాలు అయినతర్వాత దీన్ని తిరుగా వ్రాసుకోవచ్చు. ఇక ఈ అమ్మకాల మూలంగా యిరాన్‌కు టన్నునూనెకు రెండుపౌనులు వస్తుంది.

ఈ నూనెను ఉత్పత్తి చేయడానికి ఈ కంపెనీలు కన్‌సార్టియంవారు అబదాన్ శుద్ధికర్మాగారంలో 100 మిలియన్ డాలర్లు పెట్టుబడి పెడతారు. ఈ ఒప్పందాన్ని ఇరాన్ పార్లమెంటు ఇంకా అంగీకరించవలసివుంది. ఆ అనంతరం గాని ఇరాన్ నూనె

(5 వ పేజీ చూడుడు)

భూసంస్కరణల అమలుకు ఆటంకాలు

తొలగించే విషయమై ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్ఠానవర్గ సభ్యుల ఇష్టాగోష్ఠి చర్చ

న్యూఢిల్లీ, జూలై 18: దేశంలో భూమి సంస్కరణలను సత్వరమే అమలు జరపడానికి ఆటంకం కలిగిస్తున్న ప్రతిబంధకాలను, వాటిని తొలగించడానికి తీసుకోదగిన చర్యలనుగురించి నేడిచ్చట సమావేశమైన కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు సమగ్ర పరిశీలన జరిపారు.

ప్రస్తుతం ఢిల్లీలోఉన్న కార్యవర్గ సభ్యులు ఇష్టాగోష్ఠి సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. నేటి ఉదయంకూడా వీరు మూడున్నర గంటలసేపు సమావేశమై వివిధ విషయాలు చర్చించారు. (దీని వివరాలు, ఈ పత్రికలో నిన్నటి ప్రకటితమైనవి.)

నేటిచర్చలు ప్రాతిపదికగా, ఒక చిత్తుతీర్మానం తయారుచేసే నిమిత్తం జగజీవనరాం, గుల్జారీలాల్ నందా ఎన్. ఎన్. అగర్వాల్‌గార్లు నియుక్తులయ్యారు.

తిరిగి రేపు జరిగే సమావేశంలో ఈ చిత్తుతీర్మానాన్ని వీరు పరిశీలించి తుది నిర్ణయాలు చేస్తారు. జూలై 23 న ఆజీర్మరులో జరిగే కార్యవర్గ సమావేశం ముందు దీన్ని ఉంచుతారు.

నేటి మధ్యాహ్న సమావేశం 8 గంటలసేపు జరిగింది. ఇందులో భూమి విధానం గురించి వివరంగాచర్చించారు. దేశానికంతటికీ అనువర్తింప చేసే విధంగాఒక నిర్దిష్ట విధానం రూపొందించాలనే కాకుండా, భూసంబంధ శాసనాలు ప్రవేశపెట్టిన ఆయా ప్రాంతాలలో వాటిని అమలు చేయడానికి తగిన కట్టుదిట్టాలు ఏర్పాటు చెయ్యాలనే దృష్టితో కూడా యీ సమస్యనుక్షుణ్ణంగా పరిశీలించారు. భూసంస్కరణలు సత్వరం అమలుపరచడానికి అడ్డుగా ఉన్న ప్రతిబంధకాలను తొలగించడానికి తీసుకోవలసిన చర్యలు [illegible] ఆలోచించారు. యీ చర్యలు [illegible] రంగా ఒక చిత్తు తీర్మానం [illegible] చెయ్యడానికి ముగ్గురు సభ్యులు [illegible] మిరించారు.

కౌలుదార్లను తొలగించడం, [illegible] దార్లకీ ఉపకౌలుదార్లకీ ఉం[illegible] ధాలూ, కౌలునిర్ణయం, [illegible] పభూమిని పండడం, భూ[illegible] ప్రమాణాలూ, భూముల [illegible] రణ ముగింపు, భూమి ఆక్రమ[illegible] నిర్ణయించడం మొదలైన [illegible] సభ్యులు ప్రత్యేక శ్రద్ధతో [illegible] రని తెలుస్తుంది.

రేపు జరిగే సమావేశంలో [illegible] విషయంలో అనుసరించవలసి[illegible] లను గురించి చర్చ జరుగు[illegible] ప్రభుత్వ వాణిజ్య [illegible] మంత్రి టి. టి. కృష్ణ[illegible] దీనికి ప్రత్యేకం ఆహ్వా[illegible]

కృష్ణానది నీటిమ[illegible]

విజయవాడ, జూలై 17: [illegible] కృష్ణానదిలో నీరు ఆనకట్టకు [illegible] ఎత్తున ప్రవహిస్తున్నది.

అగ్నేయాసియా రక్షణ మండలి నిర్మాణ సమస్య

ఆంగ్లో అమెరికన్ పరిశీలక సంఘ చర్చల ముగింపు: త్వరలో నివేదికలు

లండన్, జూలై 18: అగ్నేయాసియా సమష్టి రక్షణ మండల నిర్మాణాన్ని గురించి ఆంగ్లో - అమెరికన్ పరిశీలక సంఘంవారు తమ విచారణను పూర్తిచేశారు. ఇప్పుడు వీరు తమ రెండు దేశాల ప్రభుత్వాలకు ఈ వ్యవహారాన్నిగూర్చి తమనివేదికలను సమర్పిస్తారని అధికారవర్గాల వారు అంటున్నారు.

బ్రిటిష్ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ వాషింగ్టన్‌కు వచ్చి వెళ్లిన అనంతరం ఈ సంఘం ఏర్పాటు చేయబడింది. ఆగ్నేయ ఆసియాలో రక్షణ మండలాన్ని నిర్మించడానికి ఎటువంటి నూత్రాలను అనుసరించవచ్చో పరిశీలించి, నివేదించవలసిందిగా అమెరికా అధ్యక్షుడు ఐజన్‌హోవర్, బ్రిటిష్ ప్రధాని చర్చిల్ వీరిని కోరారు. అనంతరం జరిగిన ఈ సంఘం సమావేశాల్లో అమెరికా తరఫున అమెరికా సేనాశాఖకు సహాయకార్యదర్శి వాల్టర్ రాబర్ట్సన్ బ్రిటిష్ తరఫున వాషింగ్టన్‌లో బ్రిటిష్ రాయబారి సర్ రోజర్ మెకన్సీలు పాల్గొన్నారు.

చైనా భయం

ఆంగ్లో-అమెరికన్ పరిశీలకులు ఈవిధంగా నిర్మించదలచుకున్న ఆగ్నేయాసియా రక్షణమండలంలోకి వియత్నాం, లావోస్, కంబోడియాలను అమెరికా ఒప్పించేటట్లు చేయగలమనే నమ్మకం చైనాలో ఎక్కువగా కన్పిస్తున్నది. న్యూచైనా వార్తాసంస్థ నేడు ఇట్టిభయాన్ని వ్యక్తంచేస్తూ చైనా వాళ్లు ఈ అమెరికావారి ఈ కైఖరి పట్ల చైనావిరోధాన్ని చూపిస్తున్నదని తెలియజేసింది.

ఇండోచైనాలో శాంతిస్థాపన సుసాధ్యంలేకుండా పుండేందుకు, అసలు ఇండోచైనా శాంతిసమాలోచనలను భగ్నంచేసేందుకు అమెరికా చివరిదశలో ఇట్టిప్రయత్నం ఒకటిచేసింది. అమెరికావారి ఈ చర్యలవల్ల సాధ్యం అని అంతా అనుకున్న ఇండోచైనా యుద్ధవిరమణ అసాధ్యంకావచ్చునే భావం ప్రబలేటంతవరకు పరిస్థితి విషమించింది అని ఈ వార్తాసంస్థ వ్రాస్తున్నది. ఒక మూల శాంతికోసం ప్రయత్నిస్తూ, యుద్ధాన్ని రెచ్చగొట్టే ఇట్టిపనులు చేయడం లో వున్న అర్థంఏమిటికో ఇటువంటి పనులు చేయడంవల్ల, నా దృష్టిలో భంగాలకు దిగడంవల్ల ఇండోచైనాలో యుద్ధవిరమణ జరిగిన లాభంఏమున్నా వుంటుందా? అని యీ వార్తాసంస్థ ప్రశ్నిస్తున్నది.

రష్యాకు ఇరాన్ జవాబు

జులై 18 న తేదీ నాడు రష్యాకు ఇరాన్ ఒక ఉత్తరంవ్రాస్తూ అమెరికావారి అధ్యక్షత్వంలో ప్రాదుర్భవించిన టర్కీ-పాకిస్తాన్ ఒప్పందంలో చేరడాన్నిగూర్చి ఇరాన్ చెప్తున్న ఆలోచనలపట్ల అసమ్మతిని ప్రకటించి వుంది. నేడు పర్షియా ఆ ఉత్తరానికి జవాబువ్రాస్తూ తన స్వాతంత్ర్యాన్ని, స్వేచ్ఛను కాపాడుకు నేందుకు ఏ ప్రాంతీయ రక్షణమండలంలో చైనా పక్షం చేరకూడదు ఇరాన్‌కు వున్నదని విశదంచేసింది. అయితే రష్యా మీద దబ్బతీయడానికి ఎప్పుడో ఏ మండలంలో గాని చేరడం తన అభిమతం కాదని గూడా ఇందులో పేర్కొంది.

సపంబరుమంచు దేశంలో పెన్సిలిన్ ఉత్పత్తి

సాంకేతిక విషయాలపై సలహా ఇవ్వడానికి ప్రత్యేక సంఘం ఏర్పాటు

పూనా, జూలై 18: పెన్సిలిన్ ఉత్పత్తికి సంబంధించిన సాంకేతిక విషయాలలో తమకు సలహాలిచ్చేందుకు భారతప్రభుత్వం పలువురు విజ్ఞాన శాస్త్రవేత్తలలో కూడిన ఒక సంఘాన్ని నియమించారు.

ఈ సంఘ తొలిసమావేశం ఆగస్టు నెలలో ఇక్కడ జరగనున్నది. అప్పుడు వారు ప్రభుత్వం ప్రారంభించిన పెన్సిలిన్ ఫాక్టరీలో ఇంతవరకూ జరిగినపనిని వారు పరిశీలిస్తారు. యీ ఫాక్టరీ యీ యేడు నవంబరునుంచి ఉత్పత్తి ప్రారంభిస్తుంది. ఈ సంఘాధ్యక్షుడు కాశ్మీర్ డ్రగ్ రీసెర్చి ఇన్‌స్టిట్యూటు డైరెక్టరు రామనాథచుప్రా సభ్యులు- పార్థ మెంటు సభ్యుడు మేజర్ జనరల్ సాహెబ్‌సింగ్ సోఢీ, లక్నో కేంద్ర డ్రగ్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ డైరెక్టరు డాక్టరు ఎంఖర్జీ, కార్యదర్శి కేంద్ర లోని పెన్సిలిన్ ఫాక్టరీ డైరెక్టరు డాక్టర్ కె. గణపతి.

అజ్మీర్‌లో జులై 26 సెలవుగా ప్రకటన

అజ్మీర్, జులై 19: జులై 26 న ఏ. ఐ. సి. సి. సమావేశం జరుగుతుంది గాబట్టి ఆరోజు సెలవుదినంగా అజ్మీర్ ప్రభుత్వం ప్రకటించింది.



గంటల పంచాంగం

శ్రీ జయ సం॥ ఆషాఢ బ॥ పంచమి
1954 సం॥ జూలై 20 మంగళవారం
సం॥ పంచమి 28-16 పూర్వా 21-48
వర్జ్యం 6-29 కు.
బ॥ షష్ఠి జూలై 21 బుధవారం
బ॥ షష్ఠి 21-8 ఉ॥ 20-28 వర్జ్యం
6-47 ల 8-18 కు.

ఆంధ్రపత్రిక

ఒకటేయని యొనరించిన పరపక్ష
భువియను తన మనంబున కగు బా
టిలుకు నవియేయనుటకి నరాదుణము
పక్షపాతరహితమములశెల్వన్-(మహాభారతము)

శ్రీ జయ సం॥ ఆషాఢ బ॥ పంచమి
మంగళవారం

జెనీవా సంప్రతింపులు

ప్రస్తుతం జెనీవాలో జరుగుతున్న సమావేశాలు, సంప్రతింపులు ఫలించి ఇండో-చైనాపై ఒడంబడిక కుదిరితే ఆ ఒడంబడికను అమెరికా గౌరవిస్తుందని విదేశాంగ శాఖ కార్యదర్శి డెజల్ ఆదివారం రాత్రి జెనీవాలో పలికిన తొమ్మిది రాజ్యాల సమావేశంలో వెల్లడించినట్లు తెలుస్తున్నది. ఇండోచైనా సమస్యాపరిష్కారంలో అమెరికా ప్రభుత్వం నిర్వహించగల భూమిక విదేశాంగ కార్యదర్శి జాన్ ఫాస్టర్ డల్లస్ ధర్మమా అని ప్రధానమైనది. ఏదో విధంగా గౌరవప్రదమైన ఒడంబడికను ఇరుపక్షాలు పట్టుదలతో కోరుతున్నది. ఫ్రాన్సు ఇందుకు కావడానికి తొడ్పడుతున్నది. యుద్ధవిరమణ పరిధిలో యుద్ధవిరమణ అంశంలోనే ఇరువైపుల అభిప్రాయభేదంవున్నట్లు కన్పిస్తున్నది. ఫ్రాన్సు 18 వ అక్షాంశరేఖ యుద్ధవిరమణ రేఖగా పరిగణింపబడాలని పట్టుబడుతున్నది కమ్యూనిస్టులు ఆ అక్షాంశరేఖ హద్దుగా నుండవలసిన అవసరం లేదని పట్టుదలగా వున్నారు. యుద్ధవిరమణాసంతకం ఎన్నికలు జరిగే విషయంలో స్వల్పఅభిప్రాయభేదాలున్నవి. ముఖ్యమైనది యుద్ధవిరమణ హద్దు మాత్రమే.

యుద్ధవిరమణ హద్దు విషయంలో ఒడంబడిక కుదిరితే ఇతర విభేదాలు సులభంగానే పరిష్కారం కాగలవు. సామాన్యంగా యుద్ధవిరమణ హద్దు నిర్ణయంలో, యుద్ధ విరమణ ఒడంబడిక కుదిరేనాడు ఇరుపక్షాల సైన్యాల ఆక్రమణలో వున్న ప్రాంతాల సరిహద్దులను గుర్తించడం జరుగుతుంది. ఈ సరిహద్దులకు మధ్యగా యుద్ధవిరమణ హద్దును నిర్ణయించవచ్చును యుద్ధవిరమణ రేఖకు రెండువైపులా కొంత ప్రాంతాన్ని తటస్థప్రాంతంగా నిర్ణయించవచ్చును. ఈ తటస్థ ప్రాంతాన్ని నిర్ణయించే సందర్భంలో అక్షాంశరేఖల నిర్ణయంలో ఏర్పడిన విభేదాలను సర్దుబాటు చేసుకోవచ్చును.

అమెరికా, ప్రస్తుతం అవలంబించిన వైఖరికంటే అనుకూలమైన వైఖరిని అవలంబించి యుండిన యుద్ధవిరమణహద్దుపై కూడా సులభంగానే సమాధానం కుదరగలదు. మరో ఇరవై నాల్గు గంటలో క్రొంచి ప్రధాన మంత్రి పెట్టుకున్న గడువు తీరిపోతుంది. ఈ లోపున యుద్ధవిరమణ ఒడంబడిక కుదరనిపక్షంలో మెండెస్ - ఫ్రాన్సు ప్రధాన మంత్రి పదవికి రాజీనామా నివ్వవలసివుంటుంది. ఫ్రెంచి అసెంబ్లీ తిరిగి విశ్వాసాన్ని ప్రకటించినగాని మెండెస్ - ఫ్రాన్సు అధికారంలో వుండడానికి వీలువుండదు.

అమెరికా దాదాపు "ప్రేక్షక స్థానాన్ని" అధిష్ఠించి యున్నందున యుద్ధవిరమణ ఒడంబడిక కుదిరే విషయంలో బాధ్యత యావత్తు కమ్యూనిస్టు ప్రతినిధులదే అవుతుంది. రెండున్నర నెల్లుగా సాగుతున్న సంప్రతింపుల పర్యవసానం పూర్తి కమ్యూనిస్టు ప్రతినిధుల వైఖరిమీదనే ఆధారపడివున్నది. ఇండో-చైనా సమస్య పరిష్కారమైతే ఇతర సమస్యల పరిష్కారం సుకరం కాగలదనే విశ్వాసంతో కమ్యూనిస్టు ప్రతినిధులు వ్యవహరించాలి.

రాజ్యాంగ సవరణ

13 రాష్ట్రాల సిఫార్సు

లక్నో, జులై 19: వాక్స్వాతంత్ర్యం, అభివ్యక్తీకరణ స్వాతంత్ర్యం, మొదలైన హక్కులను గూర్చి రాజ్యాంగంలోవున్న 19 వ అధికరణాన్ని సవరించవలసిందిగా తమ అనుకూల్యాన్ని చూపిస్తు దేశంలో దాదాపు 13 రాష్ట్రాలు అఖిలభారత కాంగ్రెస్ కార్యాలయానికి తమ సిఫార్సులను పంపివున్నట్లు తెలుస్తున్నది.

కాంగ్రెసు కార్యవర్గం ఆ మధ్య సమావేశమై, రాజ్యాంగంలో అవసరమైన సవరణలను గూర్చి పరిశీలించడానికి పండిత్ నెహ్రూ అధ్యక్షుడుగా ఒక ఉపసంఘాన్ని నియమించివుంది. ఈ కమిటీ వారు యీ విషయాన్ని గూర్చి ఒక నివేదికను తయారు చేసి, దానిమీద మీ అభిప్రాయాలను తెలుపవలసిందిగా కోరుతూ దానిని రాష్ట్రప్రభుత్వాలకు, కాంగ్రెసు సంఘాలకు అందజేయబడింది. ఇప్పుడు యీ రాష్ట్ర ప్రభుత్వాల నుండి కాంగ్రెసు సంఘాలనుండి అభిప్రాయాలు వచ్చినఅనంతరం యీ రాజ్యాంగంలో ఏవిధమైన సవరణలు అవసరమో తిరిగి కార్యవర్గం నిర్ణయిస్తుంది.

ఇంతవరకు కార్యవర్గంవారి యీ ఉపసంఘంవారికి రాష్ట్రప్రభుత్వాల నుండి, కాంగ్రెస్ సంఘాల నుండి చేరిన అభిప్రాయాలను పురస్కరించుకొని అజ్మీర్, అస్సాం, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, సౌరాష్ట్ర, పశ్చిమ బెంగాలు, ఉత్తర ప్రదేశ్, హైదరాబాదు రాష్ట్రాల ప్రభుత్వాలు దేశంలో న్యూనప్రచారాలను అరికట్టడానికి, శాంతిభద్రతలను కాపాడడానికి రాజ్యాంగంలో 19 వ అధికరణాన్ని సవరించవలసి ఉన్నట్లు పై ఉపసంఘం పెట్టడించివున్న అభిప్రాయంతో ఏకీభవించినట్లు తెలుస్తున్నది.

మరో 7 రాష్ట్రాలు రాజ్యాంగంలో 22 వ అధికరణాన్ని గూడా సవరించవలసిన అవసరాన్ని గూర్చికూడా సిఫార్సు చేశాయి.

ఆంధ్ర-మైసూరు సమస్యలు

ఉభయప్రభుత్వాల కార్యదర్శుల సమాలోచనలు

మైసూరు, జూలై 17: ఆంధ్ర-మైసూరు ప్రభుత్వ కార్యదర్శులు 15, 16 తేదీలలో బెంగుళూరులో సమావేశమై కొన్ని ఆంధ్ర-మైసూరు సమస్యలనుగురించి చర్చలు జరిపారు. తాత్కాలికంగా దాదాపు అనేక సమస్యల విషయంలో ఒప్పందానికి వచ్చారట. ఈ తాత్కాలిక ఒప్పందాన్ని గూర్చి ఉభయ ప్రభుత్వ మంత్రులూ సమావేశమై ఒక నిర్ణయానికి రాగలరు.

తుంగభద్ర ప్రాజెక్టుయొక్క అస్తులు, దాని నిర్మాణానికై చేసిన అప్పులు, ఈ జలాశయం నుంచి మైసూరు ప్రాంతానికిచేరిన బళ్ళారి జిల్లాలో 92 వేల యెకరాలకు నీటిసరఫరా విషయమూ, మైసూరురాష్ట్రం నుండి ఆంధ్రకు సరఫరా కావలసిన విద్యుచ్ఛక్తి విషయము మొదలైన 20 సమస్యలనుగూర్చి తాత్కాలిక ఒప్పందానికి వచ్చారని తెలుస్తున్నది.

అమెరికా దృష్టిలో భారతదేశం—4

అమెరికా - భారతదేశాల సఖ్యతను పెంపొందించడానికి కృషి

ఇండియాలో కమ్యూనిస్టు ప్రచారం తీవ్రంగా జరుగుతున్న ప్రాంతాల వారికి నిజ విషయాలను తెలియచేయడానికై మన సమాచార కార్యక్రమం విశేషంగా అమలు జరుగుతున్నది.

సాంకేతిక సహకారం

సమాచార కార్యక్రమంతోపాటు ఇండియా ప్రజలకు ఆసక్తి కలిగించగల విధానాలు, కార్యక్రమాలు, అక్కడి ప్రజలకు ప్రయోజనం చేకూర్చగల విధానాలు కార్యక్రమాలు కూడా అమలు జరుపవలసివుంది. అందువల్ల ఇండియా తన సమస్యల నెదుర్కొనేటందుకు మన ప్రభుత్వం అనేక విధాల సాయపడుతున్నది.

ఇండియా తన లక్ష్యాలను సాధించాలని మనం ఎలా అనుకుంటున్నామో రాయబారి అల్లెన్ ఇలా స్పష్టపరిచాడు.

"ఇండియా సమస్యలు ప్రపంచ సమస్య లనడం చాలా సమంజసం. చాలా దేశాలు ఈ విషయాన్ని గుర్తించి తమ చేతనైనంత సహాయం చేయడానికి సిద్ధపడుతున్నాయి. ఇండియాకు వస్తుసహాయం చేయడం విషయంలోను, నైతిక ప్రోత్సాహ మివ్వడం విషయంలోను అమెరికా అందరికంటె ముందున్నది. ఇండియా కు మేము చేస్తున్న సహాయం దానధర్మ మేమీ కాదు. ఇండియా పర్యతంత్రి స్వాతంత్ర్యానికి పెడుతున్న పెట్టుబడి వంటిదీ మా సహాయం. ఇండియాలో ప్రజాస్వామ్య విధానం బలపడి, నిర్దాక్షిణ్యపూరితమైన భౌతికవాద శక్తులను నిరోధించగల బలీయమైన దుర్గంగా ఇండియా నైతికస్థాయి పెంపొందినప్పుడు మేము, మిగిలిన స్వతంత్ర దేశాలవారు మంచిలాభాలు పొందగలుగుతాము. మేము మా సహాయాన్ని ప్రోత్సాహాన్ని ఇంకా ఇస్తూనేవుంటామని నా నమ్మకం."

అమెరికా ఇతర దేశాలలో అమలు జరుపుతున్న సాంకేతిక సహాయకార్యక్రమాల్లోకల్లా ఇండియాలో జరుపుతున్న కార్యక్రమమే చాలా పెద్దది; చాలా సమగ్రమైనదికూడా. ఇండో-అమెరికన్ అభివృద్ధి నిధిని ఏర్పాటు చేస్తూ 1952 జనవరి మాసంలో ప్రధాన మంత్రి నెహ్రూ, పూర్వం అమెరికా రాయబారిగా పనిచేసిన చెస్టర్ బౌల్స్‌లు ఒక ఒడంబడికపైన సంతకాలు చేశారు. ఈ పథకార కార్యక్రమం భారత పంచవర్ష ప్రణాళికకు సరిపోయిన విధంగా రూపొందించబడింది. ఇండో అమెరికన్ అభివృద్ధి నిధిని ఇండియా, అమెరికాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.

ఈ అభివృద్ధి నిధి విషయంలో ఒడంబడికపైన సంతకాలు జరిగినప్పుడు దీని ఉపయోగార్థం 5 కోట్ల 40 లక్షల డాలర్లు మనం సిద్ధపరచాం. 1952 జూన్ మాసంలో మన కాంగ్రెస్ వారు మరి 9 కోట్ల 54 లక్షల డాలర్లు మంజూరుచేశారు. దీనికి దాదాపు రెట్టింపుద్రవ్యాన్ని ఇండియా (రూపాయలలో) సమకూర్చుతున్నది. చాలా వరకు భారతీయులే ఇండో అమెరికన్ అభివృద్ధి నిధి కార్యక్రమ పథకాలు తయారుచేసి, వాటిని అమలు జరుపుతారు. కాని అమెరికన్ సాంకేతిక నిపుణులు వివిధ హోదాలలో వారికి తోడ్పడుతారు. ఇండియా-అమెరికా ప్రభుత్వాలు రెండూ ఒప్పందం కుదుర్చుకొన్న పదకొండు అభివృద్ధి కార్యక్రమాలు ప్రస్తుతం అమలు జరుగుతున్నాయి.

ఇండో-అమెరికన్ అభివృద్ధి నిధి నిర్వహిస్తున్న కార్యక్రమాలలో సమాజవికాస కార్యక్రమం ఒకటి. ఈ కార్యక్రమం భారతదేశపు ఆహారోత్పత్తిని పెంపొందిస్తుందనీ, గ్రామాలలో దారిద్ర్యాన్ని, అనారోగ్యాన్ని నిరసింపజేయగలదనీ ఆశిస్తున్నారు. సుమారు పదివేల గ్రామాలలో నివసిస్తున్న 70 లక్షల మంది ప్రజలకు తోడ్పడడానికిగాను ఇండియా అంతటా 74 సమాజవికాస మండలాలు ఏర్పాటు చేయబడినాయి. ఇటువంటి సమాజవికాస మండలాలలో గ్రామాలు, పట్టణాలు కూడా వున్నాయి. సాంకేతిక సహాయసంస్థ ద్వారాను, తదితర సంస్థలద్వారాను ఇకముందుకూడా సహాయం లభిస్తూ ఉంటే 1956 వ సంవత్సర ప్రాంతానికి పంచవర్ష ప్రణాళిక క్రింద సమాజవికాస కార్యక్రమం ద్వారా దేశం మొత్తం గ్రామీణులలో మూడవవంతు మందికి మేలు చేకూర్చాలని ఇండియా ఆశిస్తున్నది.

ఒక్కొక్క సమాజవికాసమండలానికి ఒక్కొక్క పట్టణాన్ని కేంద్రస్థానంగా ఏర్పాటుచేశారు. ఈ పట్టణాన్నుంచి ఆ పరిసరప్రాంతాలలో వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలు నిర్వహించడానికి కావలసినవన్నీ సరఫరా చేయబడుతున్నాయి. రహదారులు, వాణిజ్యశాలలు బాగుపడాలనీ, వ్యవసాయ పదుపాయాలు ఎక్కువగా కలగాలనీ, మలేరియా వ్యాధిని నిరోధించాలనీ, గ్రామ పరిశ్రమలు అభివృద్ధి కావాలనీ కూడా ఉద్దేశించబడింది. ఈ కార్యక్రమాలు కృషి చేస్తున్నవి. పట్టణాన్ని కేంద్రస్థానంగా ఏర్పాటుచేసి, ఆ పట్టణం నుండి పరిసరప్రాంతాలకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలు నిర్వహించడానికి కావలసిన ద్రవ్యం సహాయాన్ని ఇండో-అమెరికన్ అభివృద్ధి నిధి చేస్తుంది. ఇలా వినియోగించబడ్డ ధనం తిరిగి చెల్లించివేయబడుతుంటే, ఇతరచోట్ల సమాజ వికాసమండలాల స్థాపనకు ఈ అభివృద్ధి నిధి ద్రవ్య సహాయం చేస్తూ వుంటుంది.

ఇండియాలో నిర్వహించబడుతున్న సమాజ వికాసకార్యక్రమం పుట్టుక, నిర్వహణ పూర్తిగా దేశీయమైనదే. ఉత్తర భారతదేశంలోని ఎటావా, ఫరీదాబాద్, నిలోఖేరీ, పూలియా, తదితర గ్రామీణ ప్రాంతాలలోను, నిర్వాసుల కేంద్రాలలోను ఈ సమాజ వికాస కార్యక్రమాలు సమూహాగా అమలుజరిపి చూడగా అవి చాలా విజయవంతమైనవి. ప్రస్తుతం ఇండో-అమెరికన్ అభివృద్ధి నిధివారు అమలు జరుపుతున్న విస్తృత కార్యక్రమానికి ఇవి సమూనాలుగా వినియోగపడ్డాయి.

ఉత్తరప్రదేశ్ లోని ఎటావాలో సమూహాగా ప్రారంభింపబడిన సమాజ వికాస కార్యక్రమంవల్ల అక్కడి ప్రజలు అవలంబించే వ్యవసాయ విధానాలలో గొప్ప మార్పులు వచ్చాయి. ఉత్తమవ్యవసాయ విధానాలను ప్రత్యక్షంగా అమరుజరిపి చూడడంద్వారా ఇటువంటి మార్పులు తీసుకురాగలిగారు. 79.000 మంది నివసించే వంద చతురపుమైళ్ళ ప్రాంతంలో భారతీయ వ్యవసాయ నిపుణులు, అమెరికన్ సాంకేతిక నిపుణులు తీవ్ర కృషి చేశారు. పొలాలలోకి పోయి నూతన వ్యవసాయ విధానాలను ఎలా అమలు జరపాలో రైతులకు ప్రత్యక్షంగా చూపించారు. వారికి కావలసిన సలహాలిచ్చారు. ఇనుప గనికగల బాగళ్ళను ఉపయోగించాలని తెల్పారు. మేలురకం విత్తనాలను నాటారు. రసాయనిక ఎరువులను ఉపయోగించారు. మూడు సంవత్సరాల పాటు ఇలా వ్యవసాయం జరిగినదికి ఈ సమాహార వ్యవసాయ క్షేత్రాలలో గోధుమ ఉత్పత్తి ఎకరానికి 18 బుషెల్స్‌నుంచి 26 బుషెల్సుకు పెరిగింది. ఈ కార్యక్రమ నిర్వహణలో తెరిపీదు పొందినవారు ఇతరులకు శిక్షణ నివ్వడానికి ప్రస్తుతం సిద్ధంగా వున్నారు.

ఇండియాలో మలేరియావ్యాధి చాలా తీవ్రంగావుంది. గత పంద సంవత్సరాలకు పైగా ఆరోగ్య రక్షణ విషయంలో ఇండియా ఎదుర్కొంటున్న సమస్యలలోకల్లా మలేరియా నివారణ పెద్ద సమస్యగా వుంటున్నది. ఈ మలేరియా వ్యాధికి లోనుగాకుండా 7 కోట్ల 50 లక్షల మందిని 1954 నాటికి కాపాడడానికిగాను ఇండియా ప్రభుత్వం మలేరియా నిరోధక కార్యక్రమాన్ని ప్రారంభించింది.

వైద్యవిద్య విషయంలోను, కార్మికుల ఆనారోగ్యవిషయంలోను క్షయవ్యాధి నిరోధన విషయంలోనుకూడా సాంకేతిక సహాయ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. సాంకేతిక నిపుణుల సహాయం వ్యవసాయ కార్యక్రమాలకు, సమాజవికాస కార్యక్రమాలకు, ప్రజారోగ్య కార్యక్రమాలకు మాత్రమేగాక, శిక్షణసంక్షేమం, ఫ్యాక్టరీల నిర్వహణ, పరదల నివారణ ఆనకట్టల నిర్మాణం, జలవిద్యుదుత్పత్తి విషయాలలోకూడా జరుగుతున్నది. బొగ్గు మొదలైన ఉత్పత్తి, రసాయనపు ఎరువులు, రసాయనపదార్థాల ఉత్పత్తి, మత్స్య పరిశ్రమ విషయాలలోకూడా అమెరికన్ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు.

ప్రయివేటు సంస్థల సహాయం

అమెరికాలోని ప్రయివేటుసంస్థలు, అంతర్జాతీయ సంస్థలుకూడా భారతపంచవర్ష ప్రణాళికయొక్క లక్ష్యాలను సాధించడానికి తోడ్పడుతున్నాయి. ఉదాహరణకు, పూర్వం ఫోర్డు ధర్మసంస్థకు అధ్యక్షుడుగా పనిచేసిన పాల్ హాఫ్‌మన్ 1951 లో ఇండియాను సందర్శించిన అనంతరం ఈ సంస్థ ఇండియా ప్రజలు తమ శ్రేయోభివృద్ధికై చేస్తున్న కృషికి తోడ్పడడానికి అంగీకరించింది. ఇండో-అమెరికన్ అభివృద్ధి నిధివారు ఏర్పాటుచేదామనుకున్న సమాజవికాస కేంద్రాలవంటి పదిహేను సమూహ కేంద్రాలను స్థాపించడానికి ఈ సంస్థ తోడ్పడింది. గ్రామాలలో వ్యవసాయ విస్తరణకు పాటుపడేవారికి శిక్షణ నివ్వడానికి కూడా ఈ సంస్థ ద్రవ్యసహాయం చేస్తున్నది. వ్యవసాయవిస్తరణ కార్యక్రమానికి నాయకత్వం వహిస్తున్న వారిని ఉన్నత విద్యాభ్యాసానికై అమెరికా, జపాన్ దేశాలకు పంపుతున్నది. వీరు ఇండియాకు తిరిగివెళ్లి అక్కడి వ్యవసాయ విస్తరణాపకారాలను పరిశీలించి, వాటి నిర్వహణ విషయంలో ఆరు వ్యవసాయ కళాశాలలకు తోడ్పడుతారు. న్యూ ఢిల్లీలోని హరిజనులకుగాను ఒక సమాజవికాస కేంద్రాన్ని ఏర్పాటుచేయడానికికూడా ఈ ధర్మసంస్థ తోడ్పడింది. గాంధీజీ స్మారకచిహ్నంగా ఈ సమాజవికాస కేంద్రం నిర్వహింపబడుతున్నది.

రాక్‌ఫెల్లర్ ధర్మసంస్థ ఇండియాలో వైద్య, ప్రజారోగ్య విషయాలలోను, విద్యాసేవకాలిచ్చే విషయాలలోను కృషి చేస్తున్నది. కుష్ఠువ్యాధి నిరోధనకు కావలసిన ద్రవ్యం సహాయాన్ని ఇండో-అమెరికన్ అభివృద్ధిన

పుదుచ్చేరిలో నిషేధాజ్ఞల ధిక్కారోద్యమం

13 మంది అరెస్టు: తిరిగి విడుదల

పుదుచ్చేరి, జులై 18: సభలూ ఊరేగింపులూ నిషేధిస్తూ నిన్న ఫ్రెంచి ఇండియా ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువులను ధిక్కరించి, పుదుచ్చేరి జాతీయ కాంగ్రెసు సంఘం నేతృత్వాన సాయంత్రం ఇక్కడ పెద్ద బహిరంగ సభ జరిపింది.

పుదుచ్చేరిజాతీయకాంగ్రెసు కార్యదర్శి దొరైస్వామిస్వామి, పన్నెండుమంది వలంటీర్లను వెంటపెట్టుకొని సరిగా 5-30 గంటలకు సభ వేదిక ఎక్కి ఉపన్యాసం ప్రారంభించాడు. 4 నిముషాలు గడవకముందే పోలీసులు అతడిని 12 మంది వలంటీర్లనీ అరెస్టుచేశారు. రాత్రి బాగా పొద్దుపోయాక వీరిని తిరిగి విడిచిపెట్టారు.

యీ బహిరంగ సభకు 500 మంది హాజరయ్యారు.

యీ సభ గురించి చెప్పుకోవలసినవి శిక్షలతుణం ఏమిటంటే అరెస్టుచేసిన వలంటీర్లను పోలీసులు నడిరోడ్డులో వొదలేరు. ఏహింసా పెట్టలేదు. పోనీ, కాణాకు తీసుకువెళ్లాక ఏంచేశారో మాత్రం ఇంకా తెలీదు.

శాంతియుత సత్యాగ్రహాలు జరిపే వలంటీర్లపై పోలీసుల దారుణ దౌర్జన్యాల గురించి ప్రజలూ, వివిధ రాజకీయపార్టీలు పదేపదే అధిక్షేపణ తెల్పినందువల్లనే ఈసారి పోలీసులు చెయ్యి చేసుకోలేదని అనుకుంటున్నారు.

వివోచన కాంగ్రెసు తీర్మానం

కారైక్కాల్, జులై 18: మాహే పట్ల మాపిన ఉదాత్తతనే, మిగిలిన పుదుచ్చేరి, కారైక్కాల్ వలసపట్ల కూడా ప్రదర్శించి, వాటికి కూడా స్వాతంత్ర్యం ఇచ్చి అధికారాని ఒప్పగించవలసిందని ఫ్రెంచి ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ ఇక్కడి వివోచన కాంగ్రెసు కార్యవర్గంవారు నేడు తీర్మానం చేశారు. దైనందిన అవసరవస్తువులు రాకుండా వలంటీర్లు ఆటంకపరుస్తున్నందువల్ల ధరలు హెచ్చినవనీ, ఇక్కడి ప్రజలస్థితి జానాటికీ తీసికట్టుగా ఉందనీ, అందువల్ల ఫ్రెంచి అధికారులు వెంటనే అధికారాన్ని ప్రజల హస్తగతంచేసి, వలస విడిచి వెళ్లాలనీ ఈ తీర్మానంలో వారు పేర్కొన్నారు.

శాంతియుత సత్యాగ్రహం జరిపే వారిపై పోలీసు దౌర్జన్యాలను గర్హిస్తూ మరొక తీర్మానం చేశారు. మాహే విముక్తి పొందినందుకు హర్షం ప్రకటించి, అక్కడిప్రజలను అభినందిస్తూ ఒక తీర్మానం చేశారు.

మాహేలో అధికార రిత్యా పతాక ప్రతిష్ఠాపన

తెల్లిచేరి, జులై 19: పల్చిమకోస్తాలోని మాహేని విడిచిపెట్టినట్లే తూర్పుకోస్తాలోని మిగతా ఫ్రెంచివలసలను కూడా విడిచిపెట్టి, ఫ్రెంచిఅధికారులు తమ ఉదాత్తతను ప్రదర్శించగలరని, మాహే నూతన పరిపాలకుడు ఐ. కె. కుమారన్ నేడు ఆశాభావం వ్యక్తపరిచారు.

నిన్న స్వతంత్ర మాహేలో అధికారిరిత్యా జరిగిన పతాక ప్రతిష్ఠాపన సందర్భంలో ప్రసంగిస్తూ మాహే నుంచి ఫ్రెంచివారి ఉపసంహరణ, ఈ వలసలు ఇండియాతో విలీనం కావడానికి ఉపక్రమణిక మాత్రమే నని, విలీనం వెంటనే జరగి ఉండవలసిందే కాని, కొన్ని చిక్కులవల్ల సాధ్యం కాలేదనీ, అయితే ప్రజలు, తమ మాతృదేశంలో చేరడానికి సన్నద్ధులుగా ఉండాలనీ ఉద్బోధించారు.

భారత, ఫ్రాన్సు దేశాలమధ్య స్నేహసంబంధాలు దెబ్బతినకుండానే ఫ్రెంచివారు వెళ్ళిపోయినందుకు శ్రీ కుమారన్ హర్షం ప్రకటించారు.

మాహే పరిపాలనకు ఏర్పాటుచేసిన కౌన్సిలుసభ్యులపేర్లను ప్రకటించుతూ యీ కౌన్సిలు అధికారం మాహేకి, దీనికిచెందిన నాలుతారీ, కెరుకలాయ్ అనే రెండులంకలకీకూడా వర్తిస్తుందని శ్రీ కుమారన్ చెప్పారు.

ఈ లంకలకు యిదివరకు ఏర్పాటైన కౌన్సిలు ఇకరద్దుచేయవచ్చునని ఆయన సూచించారు.

శాంతిభద్రతలగురించి ప్రజలు భీతిచెంద నవసరంలేదనీ, పోలీసుదళం సెలవు పెట్టడానికి అప్పుడే చర్యలు తీసుకొన బడుతున్నదనీ ఆయన వెల్లడించారు.

మాహేని అనుకునివున్న భారత యూనియన్ ప్రాంతాలలోని కొలనారీ విధానానికి సమాన స్థాయిలో ఉండేవిధంగా ఇక్కడ భూసంస్కరణలు ప్రవేశపెట్టే ఉద్దేశ్యంతో, ప్రస్తుతానికి కౌలుదార్లను వెళ్ళగొట్టడాన్ని ఆపాలని తానుఆలోచిస్తున్నానని కుమారన్ చెప్పారు.

కొత్తపరిపాలనా సంఘం శ్రీ కుమారన్ అధ్యక్షతన నిన్న తొలిసారిగా సమావేశమైంది.

ఎన్. వి. పురుషోత్తం, సి. ఇ. భరతన్ గార్లు ఉపాధ్యక్షులుగా నియమించబడ్డారు.

మాహే మహాజన సభకు అభినందనలు

పుదుచ్చేరి, జులై 18: ఫ్రెంచి ధాన్యం నుండి మాహేని విమోచనం చేసేందుకు మాహేమహాజన సభను అభినందిస్తూ విలీనాలుకూల పక్షాల నాయకులు తంతివార్తలు పంపారు.

ఫ్రెంచి ఇండియా కమ్యూనిస్టుపార్టి కార్యదర్శి వి. సుబ్బయ్య, ఫ్రెంచి ఇండియా కేంద్ర కాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శులు నీలేశ్ నాయకర్, పెరుమాల్, యానాం పరిపాలకుడు ఆర్. దాదల గార్లు, భారతి యువక సంఘం, ఫ్రెంచి ఇండియా యువజన కాంగ్రెసువారూ ఈ అభినందనలు పంపారు.

మలబార్ కలెక్టరుతో భారత ప్రతినిధి చర్చలు

కాలికట్, జులై 18: పుదుచ్చేరిలోని భారత ప్రతినిధి కౌశల్ సింగ్, నిన్న రాత్రి ఇక్కడికి కారులోవచ్చారు. మలబార్ కలెక్టరును కలుసుకొని ఆయనతో చాలాసేపటివరకూ చర్చలు జరిపారు.

ఇక్కడే, మాహే నూతన పరిపాలకుడు ఐ. కె. కుమారన్‌తోను, భరతన్, పురుషోత్తమన్‌లతోకూడా ఆయనమాట్లాడారు.

వీరు మాట్లాడిన విషయాలు వెల్లడికాలేదుకాని, ఇటుపై మాహే ప్రతిపత్తిగురించే ఈ చర్చలు జరిగినవనిభావించబడుతున్నది.

నేటిదినం కౌశల్ సింగ్ తిరిగి పుదుచ్చేరి వెళ్లిపోయారు.

ఫ్రెంచి ఇండియా డెమొక్రాటిక్ పార్టీ

పుదుచ్చేరి, జులై 19: ఫ్రెంచి అధికారులను బలపరుస్తున్నట్టి ఏకైక రాజకీయపక్షం - ఫ్రెంచి ఇండియా డెమొక్రాటిక్ పార్టీకూడా, నేటితో ఫ్రెంచి పాలకులకు విడాకులిచ్చి, రెఫరెండం లేకుండా వలసలు ఇండియాలో విలీనం కావాలని కోరుతూ నిన్న తీర్మానంచేసింది.

ఈ పార్టీ అధ్యక్షుడు దూతంబి, పార్టీ కార్యవర్గ సభ్యులూ నేటి ఉదయం ఫ్రెంచి ఇండియా కమిషనర్ మెనార్డ్‌కి యీ తీర్మానాన్ని అందచేశారు.

ఈ తీర్మానం ప్రతిని, ఇక్కడి భారతప్రతినిధికి అందచేశారు.

ఇండియా, ఫ్రాన్సు ప్రధాన మంత్రులకూ, పారిస్‌లోని భారత రాయబారికీ, ఢిల్లీలోని ఫ్రెంచి రాయబారికీ యీ తీర్మానాన్ని తంతివార్తా పంపారు.

రెఫరెండం ప్రసక్తిలేకుండా వలసలు భారతజఠరంలో విలీనం కావాలనేదే ప్రజాభిప్రాయమనీ, ఇదే లక్ష్యంగా తమపార్టీ కృషి చేయడానికి నిశ్చయించినదనీ అధ్యక్షుడు దూతంబి విలేఖరికి చెప్పారు.

ఈ లక్ష్యం సాధించడానికి తమ పార్టీ సర్వతోముఖ ఉద్యమం జరుపుతుందని ఆయన తెలియచేశారు.



ఆంధ్ర మహిళాసభ నిర్వహిస్తున్న అడయార్ లోని 'నర్సింగ్ హోమ్' ఆవరణలో కేంద్ర సాంఘిక సంక్షేమ సంఘ ఛైర్మన్ శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ గారు నర్సుల, మంత్రిసానుల శిక్షణ రెండవ తరగతులకు 18 వ తేదీన ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం. ఆర్థికమంత్రి శ్రీ దేశ్‌ముఖ్ కూడా పాల్గొన్నారు.



అడయార్ లోని ఆంధ్రమహిళాసభ 'నర్సింగ్ హోమ్' పరిసరప్రాంతాల బీదలపిల్లలకు పాలును పోస్తున్నప్పటిఫోటో.

అఖిలభారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి బల్వంతరాయ్ మెహతా రాక సందర్భంలో 18 వ తేదీన కాకినాడలో జరిగిన సభకు వస్తున్న మంత్రి పట్టాభిరామారావుగారికి రాజమండ్రి రైల్వేస్టేషన్‌లో దేవతి రామమోహనరావుగారు స్వాగతమిచ్చినప్పటి దృశ్యం.

మద్రాసు, జులై 19: శ్రీ త్యాగబ్రహ్మభక్తజనసభ బహుళ పంచమి ఉత్సవాల సందర్భంలో మంగళవారం జులై 20 వ తేదీ సాయంత్రం 6 గం. లకు టి. ఎన్. జయరామఅయ్యరు గారు గాత్రకచేరీ చేస్తారు.

కరీనువర్ వాస్తవ్యులు, జీవదానం చేసిన ఎం. నరసింహారావుగారు.

బ్రిగేడియర్ శ్రీ కౌల్ రాజధానికి రాక

కర్నూలు, జులై 19: దక్షిణ ప్రాంతీయ సర్వ సేనాధికారి జెనరల్ శ్రీ నగోస్ గారు 22 వ తేదీన కర్నూలు సందర్శనను రద్దు చేసుకున్నారు. శ్రీ బి. జి. కౌల్ మాత్రమే 21 వ తేదీన వస్తారు. మర్నాడు తిరిగి వెళ్ళిపోతారు

ఆంధ్రకు తిరిగిరోరియల్ వైద్యాధ్యక్షుని విషయం ఆంధ్ర అధికారులతో బ్రిగేడియర్ శ్రీ కౌల్ చర్చిస్తారు.

మైసూరు శాసనసభ

మైసూరు, జులై 17: మైసూరు శాసనసభ సెప్టెంబరు 9-వ తేదీన సమావేశమవుతుంది. తాలూకాబోర్డుల పునరుద్ధరణను గూర్చి సమితివారు చేసిన సిఫారుసులు ఈ సమావేశంలో చర్చకు వస్తాయని తెలుస్తున్నది. (స్వ. వి.)

గ్రామ పంచాయతీల పునర్నిర్మాణ సమస్య

సమగ్ర నివేదిక రచన సమాప్తి: కాంగ్రెస్ కార్యవర్గ ఉపసంఘంవారి సంతకాలు

న్యూఢిల్లీ, జులై 18: కాంగ్రెసు కార్యవర్గం నియమించిన గ్రామ పంచాయతీ సంఘంవారు నేటి పంచాయతీలను గురించి తయారుచేసిన సమగ్ర నివేదికపై ఇవాళ సంతకాలు చేశారు.

150 పేజీలు గల ఈ నివేదికలో నేటి పంచాయతీలు పనిచేసే విధానాలనుగురించి వివరించి, మన ఏరిపాలనావ్యవస్థను ఏరిపూర్ణ ప్రజాస్వామికం చేయడానికి దోహదం చేసే ఎటిష్ఠ సాధనాలుగా వీటిని రూపొందించడానికి తీసుకోదగిన దర్యలను ఈ ఉపసంఘం వారు సిఫారసు చేశారు.

జులై 28 వ తేదీన ప్రారంభం కానున్న కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో యీ నివేదిక సమర్పించ బడుతుంది.

న్యాయనిర్వహణలో పంచాయతీలు నిర్వర్తించ వలసిన విధ్యుక్త ధర్మాలూ, వాటికి సహకార సంఘాలతో ఉండే సంబంధాలూ ఆదాయాభివృద్ధికి చేయవలసిన కృషి ప్రజాస్వామిక వ్యవస్థలో పంచాయతీలకు ఉండే ప్రతిపత్తి మొదలైనవి యీనివేదికలో పొందుపరచిన ముఖ్య విశేషాలని తెలుస్తుంది.

ఈ నివేదిక నేడే పూర్తి అయింది. డాక్టర్ కైలాసనాథకట్జూ, జగజీవన రాం, గుల్జారీలాల్ నందా, కె. డి. మాలవ్య, ఎస్. ఎన్. అగర్వాల్ గార్లు యీ నివేదికపై సంతకాలు చేశారు. ఈ ఉపసంఘంలోని ఆరవ సభ్యుడు గ్యానీగురుముఖసింగ్ ముసాఫిర్ ప్రస్తుతం దేశాంతరంలో ఉన్నందువల్ల సంతకం చేయలేదు.

పంచాయితీల పునర్నిర్మాణ సమస్య పట్ల ఇంతి శ్రద్ధ వహించి గట్టిగా తలపెట్టడానికి ఇదే తొలిసారి అనీ, వీటిని పాలనావ్యవస్థకు ప్రాతిపదిక అంశాలుగనే కాకుండా, ఆర్థిక వ్యవస్థ రూపొందించడంలో కీలక అంశాలుగాకూడా పరిగణించి ఉపక్రమిస్తున్నామనీ, అందువల్ల, ఈ నివేదికకు కాంగ్రెసు ఎంతో ప్రాముఖ్యత ఇస్తుందనీ సమావేశకర్త శ్రీ ఎస్. ఎస్. అగర్వాల్ విలేకరులతో అన్నారు.

దేశ వ్యాప్తంగా గ్రామ పంచాయతీలు నెలకొల్పాలనీ, వాటికి సముచిత అధికారాలుఇచ్చి, స్థానిక స్వపరిపాలనలు ప్రతిష్ఠమైన పరిపాలనా యంత్రాలుగా పనిచేయించాలనీ భారత రాజ్యాంగం ఆదేశిస్తున్నది.

దీనిని నెరవేర్చడానికి ఈ నివేదిక ఒక ముఖ్య సోపానమని శ్రీ అగర్వాల్ అభిభాషించారు.

గవర్నరుకు సన్మానం

తిరుపతి పురపాలక సంఘంవారి నిర్ణయం

తిరుపతి, జులై 18: వచ్చే నెలలో గవర్నరు శ్రీ చందూలాల్ సాధవలాల్ త్రివేదీగారు ఇక్కడికివచ్చిన సందర్భంలో ఆయనకు స్వాగత సన్మాన సత్రం జరపాలని నిన్న సాయంకాలం కౌన్సిల్ పి. ఎస్. గురువారెడ్డిగారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో స్థానిక పురపాలకసంఘంవారు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంలో అయ్యేఖర్చులకు అయిదువందల రూపాయలు మంజూరుచేస్తూ అందుకు జరగవలసిన ఏర్పాట్లుచెయ్యడానికి అయిదుగురు కౌన్సిలర్లతో ఒక సంఘాన్ని నియమించారు. (స్వ. వి.)

తిమ్మ సముద్రంకు విద్యుచ్ఛక్తి సరఫరా

పథకానికి ప్రభుత్వఆమోదం

కర్నూలు, జులై 19: ఒంగోలు తాలూకాలోని తిమ్మసముద్రం పంచాయతీ బోర్డుకు విద్యుచ్ఛక్తి సరఫరా విస్తరణకుగాను 1.45 లక్షుల పథకాన్ని ప్రభుత్వం ఆమోదించిందని యివాళ ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

ఆంధ్రలో జాతీయ ఋణ సేకరణ

ఇప్పటికి 2½ కోట్లు

కర్నూలు, జులై 19: ఇంతవరకు రాష్ట్రప్రభుత్వానికి చేరిన సమాచారాన్నిబట్టి ఆంధ్రలో "జాతీయాభివృద్ధి ఋణం" కు 250 లక్షల రూపాయలు సేకరించబడినట్లు అధికారిత్వ ఇవాళ ఇక్కడి తెలియస్తున్నది.

జాతీయాభివృద్ధి ఋణానికి సమాధానం చేయడం జరుగుతున్నాయి. గత సంవత్సరం అవిభక్త మద్రాసు ప్రభుత్వ ఋణానికి ఆంధ్రప్రాంతంనుంచి సమకూర్చిన మొత్తంకన్న హెచ్చుగా ఈ ఋణానికి సేకరించడం జరిగింది. అవిభక్త మద్రాసుప్రభుత్వ ఋణానికి 249 లక్షల రూపాయలు మాత్రమే సమకూర్చింది. కృష్ణా పశ్చిమ గోదావరి జిల్లాలు అన్నిజిల్లాలకన్నా హెచ్చుగా ఇచ్చాయి.

జమయత్ ఉలేమా అధ్యక్షుని పర్యటన వాయిదా

గుంటూరు, జులై 19: అఖిలభారత జమయత్ ఉలేమా అధ్యక్షులు అరబ్బీ పార్సీభాషలలో విద్వాంసులు అయిన మౌలానా సయ్యద్ హుస్సేన్, అహమ్మద్ సుమదానీ హైదరాబాదుగారల ఆంధ్రదేశ పర్యటన వాయిదా పడింది.

మద్రాసు, జులై 19: మద్రాసు సంఘ సేవా పాఠశాల సూత్ర తిరగడులను కాసాసేజర్ రోడ్డు 1. జాకెట్సు గార్డెన్సులో మద్రాసు గవర్నరు శ్రీ ప్రకాశ్ గారు మంగళవారం జులై 20 వ తేదీన ఉదయం 9-20 గం. లకు ప్రారంభిస్తారు.

గీతపనివారి ఉపాధికి నిర్మాణాత్మక చర్యలు

మద్యనిషేధం సమస్యపై ఆర్థికమంత్రి వివరణ

("ఆంధ్రపత్రిక" విలేఖరి)

కర్నూలు, జులై 19. "ఒక కమిటీ సమర్పించిన నివేదికనే ఆధారంగా చేసుకొని ఏ విషయంలోనూ ప్రభుత్వం తన కార్యవిధానం నిర్ణయించే అవకాశంలేదు." అని ఆర్థిక మంత్రి విశ్వనాథంగారు ఈ వేళ యిక్కడ అన్నారు.

రామమూర్తి కమిటీవారి నివేదిక దృష్ట్యా మద్యనిషేధం విషయంలోఅనుసరించదగు కార్యవిధానాన్ని ఆంధ్ర ప్రభుత్వంనిర్ణయించిందా అని ప్రశ్నించగా ఆర్థిక మంత్రి పైవిధంగా జవాబు చెప్పారు.

ఈ సందర్భంలో ఆయన ఇంకా యిలా చెప్పారు:

"మాజీ గీతపనివారల స్థితిగతులను అభివృద్ధిచేసే విషయంలో ప్రభుత్వం కొన్ని నిర్మాణాత్మకమైన చర్యలను తీసుకొంటున్నది. ఈ చర్యల మరొక లక్ష్యం యేమిటంటే గ్రామ పంచాయతీల ఆదాయాన్ని అభివృద్ధి చెయ్యడం. డాక్టరు సర్టిఫికెట్లతో నిమిత్తంలేకుండా విదేశాలనుంచి సారా తెప్పించుకొనేవారికి అనుమతులు ఇవ్వాలని ఆంధ్రప్రభుత్వం ఇదివరకే నిర్ణయించింది. ఈ నిర్ణయానుసారం విదేశీ సారా తెప్పించుకొనేవారు చెల్లించవలసిన అనుమతుల రుసుం ఎక్కువచేయబడిందికూడా. డాక్టరు సర్టిఫికెట్‌తో నిమిత్తంలేకుండా విదేశీ సారా తెప్పించుకొనేవారికి అనుమతులు ఇవ్వాలని ఆంధ్రప్రభుత్వం నిర్ణయించిందని వార్తేరులో జరిగిన శాసనసభా సమావేశంలో మద్యనిషేధ శాఖ మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావ్ గారు ప్రకటించకముందు ప్రభుత్వం ఈవిధంగా నిర్ణయించింది. యీ నిర్ణయం ఇప్పటికే అమలుజరుగుతున్నది."

నీరాగీత, విక్రయం, వాడకాలు విషయంలో ప్రభుత్వం రూపొందించిన ప్రణాళిక ననుసరించి తాటిచెట్లనీరే వారివద్ద వామకరుసుము వసూలుచేస్తారు. ఈ విధంగా వసూలయ్యేడబ్బులో పంగం గ్రామపంచాయతీలకూ మిగతా పంగం ప్రభుత్వానికీ సంక్రమిస్తుంది. గీయబడే "నీరా" కొనడానికిగాను గ్రామపంచాయతీలు సహకారసంఘాలను ఏర్పాటు చేస్తాయి. తాటిచెట్లు గీసే విషయంలో ప్రభుత్వం ఇచ్చిన ఆ సౌకర్యాన్ని దుర్వినియోగపరిచే అవకాశంగాని, నీరాను పులియబెట్టే అవకాశంగాని లేకుండా గ్రామాలలో గీతపనివారివద్ద నుంచి "నీరా"ను కొనే సంఘాల ఏజెంట్లు చెట్లవద్దకు వెళ్లి "నీరా"ను గీసేటప్పుడే కొంటారు. మద్యనిషేధం అమలుజరపక పూర్వ చెట్లకు ఆరు రూపాయిలు చొప్పున రుసుం వసూలు చేస్తూంటారు.

ఆంధ్ర ప్రభుత్వం ఆమోదించిన ప్రతిపాదనల ప్రకారం ఒక్కొక్క గీతపనివాడు పది పన్నెండు చెట్లు గీయడానికి అనుమతిస్తారు. దీని పర్యవసానం యేమిటంటే ఒక గ్రామంలో గీతబడకుండా వదలివేయబడే చెట్లు గాని, గీతగియ్యడానికి చెట్లుదొరకని గీతపనివాడుకాని ఉండరు. అంతేకాక గీతపనివారు ఇంకా ఎక్కువగా తాటిచెట్లు పెంచడానికి కూడా యీ ప్రణాళిక ప్రోత్సాహం ఇస్తుందంటున్నారు.

ఈ ప్రణాళికలోని మరొక ముఖ్య విషయం యేమిటంటే 'నీరా'ను కొనే వారివద్ద పానీయంగా అది కొద్దికాలం మాత్రమే ఉండే అవకాశం ఉంటుంది. దాన్ని పులియబెట్టి కల్లుగా మార్చడానికి వీలులేకుండా అంతకుముందే బెల్లం తయారు చెయ్యడానికి నీరాను వినియోగిస్తారు.

ఈ తాటి[illegible] డానికి అవసర[illegible] గ్రామపంచా[illegible] కూడా ప్ర[illegible] ఒక్కొక్క యంత్రం [illegible] వందల యాభయియారూపాయి లవుతుంది. మొత్తంమీద ఈ ప్రణాళిక తాత్కాలికం. ఇంతకుపూర్వం అఖిలభారత ఖద్దరు గ్రామ పరిశ్రమలబోర్డువారు తయారు చేసిన ప్రణాళికవంటిదే.

స్కూల్ ఫైనల్ పరీక్ష సప్లిమెంటరీ జాబితా

త్వరలోనే వెలువడగలదని విద్యామంత్రి పట్టాభిరామారావుగారి ప్రకటన

మద్రాసు, జులై 19: "తిరుపతి విశ్వకళాపరిషత్తు బిల్లుకు త్వరలోనే భారత రాష్ట్రపతి ఆమోదం వస్తోందని నాకు వార్త వచ్చింది. దీని ఫలితంగా ఆంధ్రదేశంలోని కళాశాలలన్నీ ప్రధమతః ఆంధ్ర విశ్వకళాపరిషత్తుకు అనుబంధింపబడుతున్నందుకు నేను ఎంతో సంతోషిస్తున్నాను" అని ఆంధ్రరాష్ట్ర విద్యామంత్రి శ్రీ బలుసు ప్రభాకర పట్టాభిరామారావుగారు ఇవాళ ఆంధ్ర పత్రిక ప్రతినిధికి చెప్పారు. వారు నిన్న రాత్రి కర్నూలు నుంచి మద్రాసు వచ్చారు.

శ్రీ పట్టాభిరామారావుగారు ఇల్లా చెప్పారు: "ఆంధ్ర విశ్వకళాపరిషత్తుకు ఆంధ్రరాష్ట్రంలోని కళాశాలలు అనుబంధింప బడటం ఆంధ్రులందరికీ సంతోషదాయకం. ఆంధ్ర విశ్వకళాపరిషత్తువారు విద్యార్థుల చెల్లుకోవడంలోను, కళాశాలలను అనుబంధించుకోవడంలోనూ ప్రదర్శిస్తున్న ఉదార వైఖరి రాయలసీమ విద్యార్థుల కంతో తోడ్పడగలదు. అదేవిధంగా ఎస్. ఎస్. ఎల్. సి. విద్యార్థుల పరీక్షా ఫలితాలను ఉదారంగా మానవి ఇతర పాఠాల్లో మద్రాసు విశ్వకళాపరిషత్తు నిబంధనలను పర్యవేక్షకులు విద్యార్థులకు అన్వయించడంవల్ల వారికి కొంత నేలు చేకూరగల విధంగా, ఆంధ్ర, మద్రాసు విశ్వకళా పరిషత్తులలోని ఉదార నిబంధనలు అటు రాయలసీమ విద్యార్థులకు, ఇటు పర్యవేక్షకుల విద్యార్థులకు వర్తింపచేసి పరీక్షలో ఉత్తీర్ణులైన మరో ఎస్. ఎస్. ఎల్. సి. విద్యార్థుల జాబితా త్వరలోనే ప్రకటించబడగలదు. ఈ ఉత్తీర్ణులైనవారికి అటు కళాశాలల్లో ప్రవేశములభించడానికివలసు ఏర్పాటులు జరుపబడతే ఉన్నవి."

గుడ్లవల్లేరు వాణిజ్య మండలి

గుడ్లవల్లేరు, జులై 16: ఈ పట్టణంలోని వర్తకులందరూ సమావేశమయి గుడ్లవల్లేరు వాణిజ్యమండలిని ఏర్పాటు చేశారు. సభను కృష్ణాజిల్లా వాణిజ్య సమ్మేళనాభ్యక్షులు అధికారిప్రారంభించారు. వాణిజ్యమండలి అధ్యక్షులుగా శ్రీ ఉదయగిరి సుబ్బారావ్, ఉపాధ్యక్షులుగా శ్రీ బమ్మ చినసుబ్బారావు, కార్యదర్శిగా శ్రీ కోట రంగారావ్, కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు కొత్తి సిబ్బయ్య, పొట్లూరి గోపాలకృష్ణయ్య, గెంటచింతల నరసింహశాస్త్రి, ఉదయగిరి శంకరేశ్వర్లు, బమ్మ చినవారాయణమూర్తి, చిట్టూరి శాస్త్రిగారలు ఎన్నికైనారు. జాతీయ ప్రబోధిత గుజరాతికి ఎలక్ట్రిక్ దీపాయలు నిరాళం ఇవ్వాలని తీర్మానించారు.



మెత్తటి శిరోజములకు
చక్కటి చూపులకు
స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డు
కాస్టరు ఆయిల్

ఇది అత్యుత్తమమైనది
ఇది స్వస్తిక్ ఆయిల్ మిల్స్ వుత్పత్తి.

ఇండియన్ కెమికల్ అండ్ ఇండస్ట్రియల్ లిమిటెడ్ వారు అమ్మకపు ఏజెంటులు

శ్రీ సుబ్బరాయ & నారాయణ కాలేజి, నర్సరావుపేట.

నూతన వైద్యక ప్రారంభించుటచేత ఇంటర్ మీడియేటు జూనియర్ క్లాసులో అన్ని గ్రూపులందును కొద్ది సీట్లు మాత్రమే గలవు. చేరదలచువారు 25-7-54 లోగా చేరవలయును.

ప్రిన్సిపల్.

భారతీయులపై అమెరికన్ మైత్రీభావం

న్యాయమూర్తి అభిభాషణ

న్యూఢిల్లీ, జులై 17: అమెరికా భారతదేశాల మధ్య ఎటి అభిప్రాయ భేదాలున్నప్పటికీ, యీ ఇరుదేశ ప్రజలమధ్య మైత్రీభావం సదా వర్ధిల్లగలదని అమెరికన్ ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు ఆశిస్తున్నారు. యీ దేశం పట్ల అమెరికన్ ప్రజలలో స్నేహ సుహృద్భావాలు పెలకొన్నాయి. అని అమెరికా సుప్రీంకోర్టు న్యాయమూర్తి డిగ్లస్ ఇవాళ అభిభాషించారు.

అలీండియా రేడియో ప్రసారం చేసిన, ఒక ఇంటర్వ్యూలో ప్రసంగిస్తూ గత కొన్ని సంవత్సరాలుగా భారత దేశంలో కొప్పు పరిణామం కనపడుతున్నదనీ, స్వాతంత్ర్య, న్యాయప్రజాస్వామికాల అభ్యున్నతికి, నేడు భారతీయ గ్రామాలలో సాగుతున్న పురోగమనాన్ని తాను కళ్ళారా చూచానని, జస్టిస్ డగ్లస్ అన్నారు.

జాగరితమవుతున్న నేటి ఆసియాతో ప్రజల ప్రభుత్వాలు ఏర్పడుతున్నవని చెప్తూ, ఇందులో భారతదేశం నిర్వహించిన నాయకత్వానికి ఆయన జోహారు లర్పించారు. స్వేచ్ఛ ఆదర్శంగాగల యీ దేశాలతో అమెరికా స్నేహం పెంపొందించుటను, వీటికి సహాయపడగలదన్న ఆశాభావం వ్యక్తపరుస్తూ ఇటీవల అమెరికా ప్రతినిధుల సభలో ఇండియా ఆర్థికసహాయంపై కొందరు అడ్డు తగలగా, కాంగ్రెసుసభ్యులనే కుటు వారిని తీవ్రంగా ప్రతిఘటించి గెలిపించిన సందర్భాన్ని ప్రస్తావించి ఇదితనకెంతో సంతోషం చేకూర్చిందన్నారు.

బీదబాలుడుగా తిరిగిన తను ఇంతటి ఉన్నతపదవికి వచ్చినవిధం ప్రస్తావించి, నేడు భారతదేశంలో అమలు జరుగుతున్న, కమ్యూనిటీ ప్రాజెక్టులు ఈ దేశంలో నేటి బీదబాలుడు రేపు ప్రభుత్వ అధినేత కావడానికిగాని, తివ్వస్థితికి అగ్రగణ్యుడవడానికిగాని దోహదం చేయగలవని ఆయన అన్నారు.

పాత పెలిగ్రాఫ్ తీగల అమ్మకం

విశాఖపట్నం జిల్లా పలాసాలోను, విశాఖపట్టణములోను ఉన్న పాత పెలిగ్రాఫు తీగ కుమారు ముప్పదియారు టన్నులును, (2) తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో నున్న, వంగిన ఇనుప రైలు బద్దీముక్కలు ఏబది యొకటియున్నూ, అమ్మబడును. కొనదలచినవారు సీలు టెండరు ద్వారా 8-8-54 లేదీలోపుగ ఈ దిగువ చిరునామాకు పంపవలెను. టెండర్లు 8-8-54 లేదిని ఉదయము 11 గంటలకు తెరువబడును. రేటు టన్ను ఒక్కంటికి మాత్రమే వ్రాయవలెను. టెండరు పరతులు కోరినవారికి తెలుపబడును.

వి. యల్. యన్. మూర్తి,
డివిజనల్ ఇంజనీరు, పెలిగ్రాఫ్స్,
విశాఖపట్నం డివిజన్, విశాఖపట్టణం-4.

రొమ్ము దగ్గు



దగ్గిడి, అదుపాటు, గొంతు పుండ్లు, అంతర్రైటస్, ఇవన్నీ యుండు ఉన్నగువిపరీతమైన కరకైనవే-ఇవి క్షణాలలోనే పెప్స్‌తో కొంగిరుంచి. పెప్స్ ఉచ్ఛ్వాసవిధానాలు మలబడుతమైనవుతుంది. పెప్స్‌లోని అమూల్యమైన కొవ్వు పొరమందు రొమ్ము, టిపికి రక్షణం అంతర్భాగాలలోకి చొరబడుతాయి. అందువల్లనే పెప్స్ పత్యంగా దగ్గును నివారించి. మందను అరికట్టుతుంది. బాధికరమైన క్రిములను సంహరించి. టిపికిత్తులను గొంతుకను, బ్రోన్కియల్ ట్యూబ్స్-వాడవంపిన కలిగిస్తుంది. పెప్స్-వాడవంపిన వైద్యులు తీసుకొను చేస్తారు.

పెప్స్ సేవించండి.
PEPS
క్రిమి సంహారకరమైన గొంతు, రొమ్ము పేట్లెట్లు.

మద్రాసు సోల్ ఏజెంట్లు: దాదా & కంపెనీ, పార్కు టౌన్, మద్రాసు-3.

షార్టుహాండు టైపురైటరు అభివృద్ధి

అఖిలాంధ్ర టైపిస్టుల సంఘం సూచనలు

మచిలీపట్నం, జులై 17: తెలుగు షార్టుహ్యాండు, టైపురైటరులలో జరుగవలసిన కొన్ని అభివృద్ధికర మార్పుల గురించి అఖిలాంధ్ర తెలుగు టైపిస్టుల, షార్టుహ్యాండు రచయితల సంఘం తరపున శ్రేయోతులు కంచర్ల వెంకటరత్నం, కె. వి. ఆర్. సంజీవరావు, కె. వి. సుబ్రహ్మణ్య శాస్త్రిగార్లు ఆంధ్రప్రభుత్వం నియమించిన కమిటీ వారికి ఒక వినతిపత్రం సమర్పించారు. అందులో యిలా వివరించారు.

టైపురైటరు

చినమంబా ఆంధ్ర ముద్రలేఖిని ఒకటిమాత్రమే ప్రస్తుతం వాడుకలో వున్నది. తగిన కీబోర్డు అదే కీ సంఖ్యతో (46) తయారుచేయవలసి వున్నది. ఈ దిగువ అవసరాలు గమనించవలెను.

"స్టోక్స్" (కీస్) చేళ్లకు సమానమైన భారం కలిగించేట్లుగా ఏర్పాటు చేయాలి.

"జాయినింగ్సు" అవసరమైన అక్షరాలకు అట్టి "జాయినింగ్సు" తగ్గించుటకు వీలుగా స్టోక్స్ రూపొందించాలి.

వివిధ "స్టోక్స్" సమాజంగా ప్రావీణ్యంగా టైపుచేయుటకు అపరేటరుకువీలుగా ఏర్పాటుచేయాలి.

బ్యాక్ స్పేసర్‌తో నిమిత్తం లేకుండే విధంగానో లేక చాలాకొద్దిసార్లు అవసరంకలిగించే విధంగానో కీబోర్డు డిజైను తయారుచేయాలి. డెడ్ కీలు తగ్గించటమూ తీసివేయటమూ సాధ్యమేమో పరిశీలించాలి.

కామాలు, ఫుల్ స్టాపులు మున్నగునవి, బ్రాకెట్లు ఉపయోగించుటకు సౌకర్యం ఉండాలి. కీబోర్డులోనే ఇంగ్లీషు టైపురైటరువలె వీటికి స్థానం ఉంచాలి.

కీబోర్డుకు ప్రామాణికరూపం ఇవ్వవలసి ఉన్నది. అనేకంవుంటే యజమానులకు, ఉద్యోగులకు, తయారుజేసే వారికి కూడ చికాకుకొరుగావుంటుంది.

ప్రభుత్వ అవసరాలకు ఇట్టిప్రామాణిక కీబోర్డునే కొనాలి. డిజైనుపై ప్రభుత్వమే యాజమాన్యం కలిగి ఉండాలి. వ్యక్తిగానిగాని, తయారుచేసే వారికిగాని గుత్తాధికారం ఉండరాదు. దీనివలన చాలా నష్టాలు ఉత్పన్నం కాగలవు.

డిజైను తయారుచేసినవానికి, వాని శ్రమను గుర్తించి ప్రభుత్వం కొంత పరిహారం లేదా ప్రతిఫలం ముట్టజెప్పాలి. కమిటీవారు యీ విషయాన్ని ప్రభుత్వానికి సిఫార్సు చేయాలి.

సమాజాయంత్రం సంగతి. సహజంగా ప్రావీణ్యతతోపాటు వుండాలని కమిటీ నిశ్చయించినందున రెండు ప్రింటింగు పాయింట్లు అవసరం. హిందీ, ఉర్దూ యంత్రాలలో రెమింగ్టన్ రాండ్ వారు ప్రవేశపెట్టిన ఆధునికవిధానాలు కమిటీ పరిశీలించవచ్చు. డబుల్ గైడ్ సిస్టం, లేక ట్రిపుల్ టెండింగ్ సిస్టం, రెంటిలో యేదోఒక విధానాన్ను సరించి యంత్రాలు తయారుచేయడం సాధ్యమేమో కమిటీ విచారించాలి. ఆచరణలో రెంటికీ అంతభేదంలేదు.

త్వరలో సరియైన ధరలకు చక్కనికీబోర్డుతో తెలుగు టైపురైటింగు యంత్రాలు లభించుటకు పై చెప్పిన విధానం అనుసరణీయము.

తెలుగు షార్టుహ్యాండు

శ్రీ యం. శ్రీనివాసరావుగారు 1916 లో తెలుగు షార్టుహ్యాండు మాన్యుయల్ ను వెలువరించారు. ఇది ఒక ఉపయోగకరమైన ప్రాతిపదిక. అయితే దీనిని అభివృద్ధిచేసి ప్రస్తుతావసరాలకు తగ్గట్టుగా రూపొందించవలసి వున్నది.

ప్రభుత్వం షార్టుహ్యాండు, టైపురైటింగుస్కూళ్లను ప్రారంభించనున్నందున తెలుగు షార్టుహ్యాండు అభివృద్ధికి ఏదోఒక పాఠశాల అధ్వర్యాన ఒక పక్షపత్రిక ప్రచురించాలి. తగినవ్యాసాలు ప్రచురిస్తూ వుండాలి. ఇలా ఒకఏడాదిలో తగిన సమాచారం సేకరించవచ్చు. పిదప ఆ పత్రిక సంపాదకుల తదితర నిపుణులతో కూడిన ఒక కమిటీని ప్రభుత్వం నియమించాలి. తద్వారా తెలుగు షార్టుహ్యాండు గురించి సరియైన పాఠ్యగ్రంథం నిర్ణయించవచ్చు.

ప్రభుత్వ ప్రచురణలను ప్రస్తుత కమిటీ యీ దిగువ సూచనల ననుసరించి విస్తృత పరచవచ్చును.

కొన్నిసూత్రాలను నిర్వచించి, ప్రతి సూత్రంక్రింద ప్రభుత్వ ప్రచురణనుంచి తాము నిర్ణయించిన 20 లేక 25 పదాలు యివ్వాలి. తరుచుగా వచ్చే "గ్రామలాగ్స్" వుంచి తతిమావి (ప్రభుత్వ ప్రచురణల్లో కన్పించేవి) తీసివేయాలి. "కంట్రక్షన్స్" మొత్తం జాబితా తీసివేయాలి. ఇలా మొత్తం 200 పేజీలనుంచి 8 పేజీలకు మారగలదు. ఇది ప్రాతిపదిక పుస్తకంగా వుంటుంది. ఇంకా అభివృద్ధి చేయవచ్చు.

తెలుగుషార్టుహ్యాండు టైపురైటింగు బోధనకు కర్నూలు, మచిలీపట్నం, విశాఖపట్నం లలో మూడు ప్రభుత్వ పాఠశాలలను తెరుచుట అవసరం. సమర్థంగా నిర్వహించబడు ప్రయివేటు పాఠశాలలను కూడా ప్రోత్సహించాలి. (గ్రాంట్లద్వారా) ఒక ప్రభుత్వపాఠశాలను కేంద్ర స్కూలుగా రూపొందించాలి. దీని అధ్యర్యాన పత్రిక వెలువరించవచ్చును.

మచిలీపట్నంలో నిస్కూలును కేంద్ర స్కూలుగా మార్చాలని సూచిస్తున్నాము. డా॥ పట్టాభి సీతారామయ్యగారి వంటి ప్రముఖులు యిచట యువకులను యీ కళ అభ్యసించమని తగు ప్రోత్సాహం యిచ్చారు. వారి ప్రోత్సాహం వల్లనే ఆంధ్ర, హైదరాబాదు అసెంబ్లీలలోనూ, వివిధ పత్రికా, వాణిజ్య, సంస్థలలోను సంక్షిప్తలేఖకులు నేడు పనిచేయుచున్నారు.

ఇంగ్లీషు, తెలుగు, షార్టుహ్యాండులలో అర్హతపొందినవారిని ఇన్‌స్పెక్టర్లుగ నియమించవచ్చును.

శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం బిల్లు

రాష్ట్రపతి ఆమోదానికి నిరీక్షణ

కర్నూలు, జులై 18: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంబిలుకు ఇంతవరకూ రాష్ట్రపతి అనుమతి రాకపోవడంవల్ల అనేక చిక్కులు ఏర్పడ్డయ్.

ఈ యేడు ప్రారంభమయ్యే ఇంటర్మీడియేట్, ఒయ్యే తరంగతులు ఏ విశ్వవిద్యాలయపు పాఠ్యగ్రంథాలతో ప్రారంభం కావాలో ఇంతవరకూ ఎవరికీ తెలియదు.

ఈ నాలుగుజిల్లాలలోనూ వుండే కళాశాలలు కొన్ని మద్రాసు విశ్వవిద్యాలయపు పాఠ్యగ్రంథాలనే బోధించడానికి పూనుకొన్నయ్. అదీగాక ఇక్కడ కొన్ని కళాశాలల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో లేని సబ్జక్టు బోధిస్తున్నారు. వాటిని కూడా ఈ యేడు ప్రారంభించే తరగతులలో బోధించాలా లేదా అనేది మరో సమస్య.

రేపు ఆర్థిక మంత్రి ఢిల్లీనుంచివస్తూ అధ్యక్షుని అనుమతిని వెంటతీసుకు వస్తారని ఆశించి బదుకుతున్నది.

ఒక వంకబిల్లును కేంద్రప్రభుత్వానికి పింపి, అదేపనికి ఆర్డినెన్సును అమలుజరపడం క్రమబద్ధం కాదని ఆంధ్రప్రభుత్వంవారి అభిప్రాయంగా తెలుస్తున్నది.

ఫ్రెంచి పోలీసుల అతిక్రమణ

ఒకగ్రామస్థుని ఎత్తుకుపోయి బాహూర్ కమ్యూన్‌లో నిర్బంధించిన వైనం

పుదుచ్చేరి, జులై 18: బాహూర్ కమ్యూన్‌కు అరమైలులో పరిహద్దునగల భారతగ్రామం తిజన్‌గుడాకు చెందిన సెల్వరాజ్ అనేవానిని మొన్న 14 న ముగ్గురు ఫ్రెంచి ఇండియా పోలీసులు సరిహద్దు అతిక్రమించి ఆగ్రామంలోకివచ్చి ఎత్తుకుపోయినట్లు ఇవ్వాళ తెలియవచ్చింది. ఇతడు ఇంకా బాహూరులో నిర్బంధింపబడి వున్నట్లు తెలిసింది. ఆ కమ్యూనుకు బయటినుంచి ఏమీ పోకుండా చేయటానికి ఫ్రెంచి ఇండియా విమోచన ఉద్యమంలో చేరి సరిహద్దున కాపలా వున్నాడట ఈ సెల్వరాజ్.

విలీనానుకూలసభకు వెళ్లినవారిపై దౌర్జన్యం

బాహూర్ కమ్యూన్ సరిహద్దుకు అవతల కొంచెందూరంలో తిరుతిలం పాకంలో నిన్న సాయంత్రం జరిగిన విలీనానుకూలసభకు వెళ్లి వచ్చారనే కసితో పోలీసులు 24 మందిని చాచాచితక కొట్టి లాకప్‌లో పెట్టారు. ఆ సభను దాడుల ప్రభృతులు ఏర్పాటు చేశారు.

కరైకాల్ విలీనానుకూల సంఘటన విజ్ఞప్తి

కరైకాల్, జులై 17: ఫ్రెంచి దాస్యం నుంచి విమోచనంపొందిన మాహే ప్రజల సభినందిస్తూ కరైకాల్, పుదుచ్చేరిలలోకూడ యిదేపద్ధతి అవలంబించాలని ఫ్రెంచి ప్రభుత్వానికి కరైకాల్ సంయుక్త విలీనానుకూలుర సంఘటన కార్యవర్గం ఒక విజ్ఞప్తి చేసింది. పుదుచ్చేరిలో జులై 14 న శాంతియుత ప్రదర్శకులపై జరిగిన లాఠీచార్జిని తీవ్రంగా ఖండించింది.

కరైకాల్ సరిహద్దులో జరుగుతున్న పికెటింగ్ ప్రజలకు వ్యతిరేకంగాదనీ విలీనానుకూలురపట్ల దమననీతి సవలంబిస్తున్న ఫ్రెంచి పోలీసులకు వ్యతిరేకంగామాత్రమే జరుగుతున్నదనీ ప్రజలు దీనితో సహకరించాలనీ వివరించింది. కరైకాల్ దాటి వెళ్లరాదని కొందరు విలీనానుకూలురమీద విధించిన నిషేధం రద్దుచేయాలని కోరారు.

నంద్యాలలో జాతీయ ప్రణాళికకు ఋణం

జిల్లాకలెక్టరు అధ్యక్షతన సభ

నంద్యాల, జులై 15: ఆంధ్రరాష్ట్రాభివృద్ధికిగాను చాలా పథకములు నిర్వహించవలసి యున్నవనీ, వాటికి చాలాపెట్టుబడి కావలసివున్నదనీ జాతీయప్రణాళిక ఋణానికి ఆంధ్రులు ఎక్కువశ్రద్ధగా తోడ్పడాలనీ కర్నూలుజిల్లా కలెక్టరు శ్రీ ఐయ్యద్ అహమ్మద్ గారు నిన్న మధ్యాహ్నము జరిగిన సమావేశానికి అధ్యక్షతవహించుతూ అన్నారు. స్థానిక తిహసిల్దారు శ్రీ యస్. వెంకటాచలంశెట్టిగారు మునిసిపల్ కౌన్సిలుహాలులో యీ సమావేశాన్ని ఏర్పాటుచేశారు.

జాతీయ ఋణముపుట్టేశం తద్వారా దేశాభివృద్ధి వివిధంగా జరిగేదీ శ్రీయుతులు రాజా పెద్దసుబ్బారాయుడు శెట్టి, జి. వెంకటరెడ్డి, కొదారబాద్ సరసింగరావు పంతులుగారలు వివరించారు. జాతీయ ఋణానికరణకు సహాయపడవలసిందిగా విజ్ఞప్తిచేశారు.

జాతీయ ఋణానికిగాను ఇరవయి అయిదువేల రూపాయల సెక్యూరిటి బాండులను కొనడానికి శ్రీ అత్తకూరు నాగభూషణం శెట్టిగారు సమావేశంలో అంగీకరించారు.

కలెక్టరు పర్సనల్ అసిస్టెంటు శ్రీ బి. రామమూర్తిగారి కృతజ్ఞతాభివందనాలతో సమావేశం ముగిసింది.

ఆంధ్ర విశ్వకళాపరిషత్తు భూగర్భశాఖ

న్యూఢిల్లీ, జులై 17: సముద్రగర్భ పరిశోధన నిమిత్తం ఏప్రిల్, మే నెలల్లో బంగాళాఖాతంలో ఐదుసార్లు ప్రయాణాలు జరపటమైనదని శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధనా సంస్థకు సంబంధించిన సమితిని నిర్వహిస్తున్న ఆంధ్రవిశ్వవిద్యాలయ భూగర్భశాస్త్ర శాఖ ప్రధానాచార్యుడు శ్రీ మహాదేవన్ గారు నెల్లడించారు. శ్రీ మహాదేవన్ బృందం జరిపిన ప్రయాణాలు దీనితో మొత్తం 26. ఈ బృందంలో భూగర్భశాస్త్ర, జంతుశాస్త్రశాఖల సభ్యులుకూడకలరు. సముద్రగర్భంలోగల వివిధరకాల నుడ్డిపదార్థాల వివరాలు సేకరించుటకు యీస్కీం తోడ్పడుతుంది. ఆంధ్రవిశ్వవిద్యాలయ భూగర్భశాస్త్ర శాఖవారు కొన్ని సంవత్సరాలనుంచి తూర్పుకనుమలలో భూగర్భ పరిశోధనలు జరుపుతున్నారు. కృషి బాగానే సాగుతున్నది. సముద్ర ప్రవాహాలు, లోతు, ఉష్ణం గూర్చికూడా సమాచారాన్ని యీబృందంలోనివారు సేకరిస్తున్నారు.

సారానేరాలకు శిక్షలు

బొన్నూరు, జులై 16: బొన్నూరు సబ్ మేజస్ట్రేటుగారు శ్రీ ఎస్. ఎమ్. వాహబుగారు బొన్నూరు వాస్తవ్యులు కశారి కోటయ్య అనే ఆయన త్రాగి వున్నాడన్న నేరానికి రెండువారాల కఠినశిక్ష, పచ్చలతాడిపర్రు వాస్తవ్యుడు చేపు విూగా అనే ఆయన చట్టవిరుద్ధంగా సారాయి వుంచుకొన్నందుకు ఒక నెల కఠినశిక్ష విధించారు.

గుడివాడ మున్సిపల్ కౌన్సిల్ ఉపఎన్నిక

స్వతంత్ర అభ్యర్థి విజయం

గుడివాడ, జులై 17: గుడివాడ మున్సిపల్ 2-వ వార్డు కవున్సిలరు మహమ్మద్ జమీర్ సాహెబ్ మరణంవల్ల ఖాళీయైన స్థానానికి నిన్న ఉపఎన్నిక జరిగింది. శ్రీ వెంకటేశ్వర మోటారు సర్వీసు ప్రొపైటరు శ్రీ కశారి సత్యనారాయణరావుగారు స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి 247 వోట్ల మెజారిటీతో గెలుపొందారు. వీరితో పోటీ చేసిన అభ్యర్థి మహమ్మద్ ఉస్మాన్ బేగ్ గారికి 186 వోట్లు రాగా శ్రీ సత్యనారాయణరావుగారికి 433 ఓట్లు వచ్చినవి. మహమ్మద్ ఉస్మాన్ బేగ్ గారిని గుడివాడ పట్టణ పీపుల్స్ ఫ్రంటువారు బలపరిచారు.

శ్రీ సత్యనారాయణ రావుగారు లోగడ ఈ మున్సిపల్ కవున్సిలర్ గా పనిచేసిన స్వర్గీయ కశారి సుబ్బయ్యగారి పుత్రులు. వీరి ఎన్నిక పౌరులకు యెంతో, ఆనందం, తృప్తిని కలిగించింది. (స్వ. వి.)

దోర్నకల్ సహకార బ్యాంకు ఎన్నికలు

దోర్నకల్లు, జులై 16: దోర్నకల్ గ్రామ సహకారసంఘం ఎన్నికలు ఈ వేళ జరిగినవి. సమావేశానికి శ్రీ లక్కరాజు కనక సుందరయ్యగారు అధ్యక్షతవహించారు. మానుకోట తాలూకా సహకారశాఖ ఇన్‌స్పెక్టరు శ్రీ అబుదుల్ కుద్దూసుగారి పర్యవేక్షణలో ఈ ఎన్నికలు జరిగినవి. శ్రీ పాపాలాల్ శర్మ అధ్యక్షులుగానూ శ్రీ అలూరి శేషగిరిరావు ఉపాధ్యక్షుడుగానూ శ్రీ గండి సత్యనారాయణ కార్యదర్శిగానూ శ్రీయుతులు గండి అనంతరామయ్యమూర్తిబోయినవీరయ్య, రావులపాటి శేషగిరిరావు, పి. కె ముత్తిస్వామి, మహ్మదుకాసిం, మహ్మదు యూసుబ్ సాహెబ్, యల్లెముత్తియ్య యీటూరి కృష్ణమూర్తిగారలు సభ్యులుగానూ ఏకగ్రీవంగా ఎన్నికయినారు.

గుండేరు ప్రాజెక్టు రైతుల సభ

కృషిచెయ్యడానికి సంఘం

పెదవేగి, జులై 16: గుండేరు ప్రాంతపు రైతులసభ పెదవేగిలో శ్రీ మల్లెపూడి రాజేశ్వరరావుగారి అధ్యక్షతన జరిగింది.

శ్రీ వడ్లపట్ల సత్యనారాయణగారు మాట్లాడుతూ గుండేరు ప్రాంతంలోని గ్రామాలన్నీ ఫిర్కా డెవలెప్‌మెంటు బ్లాకులో నున్నప్పటికిని ఆ గ్రామాల కెట్టి సౌఖ్యము చేకూరలేదనీ గుండేరు ఆ గ్రామాల సమీపమున ప్రవహిస్తున్నప్పటికిని ఆ గ్రామాల కుపయోగపడడం లేదనీ పై పెచ్చు దాని నీటిముంపువలన దిగువ గ్రామరైతులకు చాలనష్టం కలుగుతున్నదనీ పెదవేగి సమీపంలో యీ గుండేరుకు ఆనకట్టకట్టితే దాదాపు మూడువేల ఎకరాల్లో పల్లపు సాగు అవుతుందనీ, యీ ప్రాజెక్టు కంటే యీ మెరక ప్రాంతాలకుపయోగపడే ప్రాజెక్టు మరేదీ లేదనీ, దీనికి సంబంధించిన అంచనాలన్నీ సిద్ధంగా వున్నప్పటికీ ప్రభుత్వం చాలా అశ్రద్ధగా వుతున్నదనియు వివరించారు.

శ్రీ మల్లెపూడి రాజేశ్వరరావుగారు మాట్లాడుతూ ఉమ్మడిరాష్ట్ర ప్రభుత్వంలో ఆంధ్రప్రాంతానికి అనేక అన్యాయాలు జరిగినవనీ, ముఖ్యంగా మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్లక్ష్యం చేయబడినవనీ, ఆంధ్ర ప్రభుత్వం అన్నిటికంటే నీటిపారుదల ప్రణాళికలకే ప్రాధాన్యం యిస్తుందనీ, కృష్ణాబారేజి స్వర్ణముఖి, వంశధార, నందికొండ ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం అవలంబించుతున్న విధానమే యిందుకు తార్కాణమనీ, ఏ నూతన రాష్ట్రంలోనైనా ఆర్థికచిక్కులవలన కార్యక్రమాలు అనుకున్నంత త్వరగా కావడం కష్టమనీ కొంత ఓపికపట్టడం అవసరమనీ హెచ్చరించారు. ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న కృషిని వివరించారు. స్థానిక అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చాయిచిన డబ్బును ఎక్కువగా రైతులు వుపయోగించుకోవలెననికూడా హెచ్చరించారు.

ఈ గుండేరు ప్రాజెక్టు సాధనకై కృషి చేయడానికిగాను శ్రీయుతులు ముల్నూరు వెంకటసుబ్బయ్య, పరస వేంకటేశ్వరరావు, దేవినేని రామమోహనరావు, చలసాని ఆంజనేయులు, వడ్లపట్ల సత్యనారాయణ గార్లతో ఒక సంఘం నిర్వడింది.

ఆంధ్ర ప్రాజెక్టులు

ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుని వైఖరి

కర్నూలు, జులై 16: కృష్ణానదిమీది ఏదో ఒక ప్రాజెక్టును ఈ పంచవర్ష ప్రణాళిక కాలంలో కట్టటం ఆరంభించాలని ప్లానింగు కమిషనుకు చాలా ఆదుర్దాగా వున్న సంగతి పాఠకులకు విదితమే.

ఆంధ్రప్రభుత్వం సందికొండ నిర్మించాలని కేంద్రానికిని వేడింపుతోంది. కేంద్ర విద్యుచ్ఛక్తి నీటి సరఫరా సంఘం అధ్యక్షుడు శ్రీ కున్వార్ సేన్, డైరెక్టరు కె. ఎల్. రావ్ గారలు ప్రస్తుతం తిమ్మైనా యాత్రను ముగించుకొని తిరిగి వచ్చారు కాబట్టి సందికొండ నిర్మాణానికి సంబంధించిన కార్యక్రమాన్ని త్వరలో తయారు చేయగలరని ఆశించబడుతున్నది.

ఈలోగా చీఫ్ ఇంజనీరు శ్రీ వెంకటకృష్ణయ్యరు రామపాదసాగరంపైన కొంతి పరిశీలన జరిపారు. ఇప్పుడు పులిచింతలపైన పరిశీలన చేస్తున్నారట ప్లానింగుకమిషను ఉపాధ్యక్షుడుఆంధ్రలోని అన్ని ప్రాజెక్టుల వివరాలు క్షుణ్ణంగా తిమ్మెదుట ఉండడం అవసరమని భావిస్తున్నట్లు అర్థమవుతున్నది.

ఈ అన్ని ప్రాజెక్టుల నిర్మాణక్రమ వివరాలనూ కూడా తయారు చేసి ప్లానింగుకమిషనుకు సమర్పించమని కేంద్ర ప్రభుత్వ నీటి సరఫరా, విద్యుచ్ఛక్తి సంఘం వారికి ప్లానింగు కమిషను ఉపాధ్యక్షుడు ఆదేశించవచ్చు.

సభలపై నిషేధోల్లంఘనకు నిశ్చయం

బహిరంగసభలపై ప్రభుత్వ నిషేధాన్ని ఉల్లంఘించటానికి పుదుచ్చేరి జాతీయకాంగ్రెస్ వారునిశ్చయించారు. ఈ ఉదయం జరిగిన ఒక సమావేశంలో యీ నిశ్చయం జరిగింది. శాంతియుతంగా సభ జరుపుకొంటామని ఎన్నిసార్లు కోరినా ఫ్రెంచిండియా గవర్నరు అనుమతించలేదనీ, ఇక యీ పని చేయలేక తప్పదనీ కార్యదర్శి డి. మునిస్వామి సభలో చెప్పారు. సభకు విలీనానుకూల పార్టీల ప్రతినిధులు 150 మంది హాజరైనారు. ఇతర కమ్యూన్‌ల నుంచీ, గ్రామాలనుంచీ కూడా వచ్చారు. మునుస్వామి పుదుచ్చేరి ప్రజలంతా ఒక్కటై విలీచి విమోచనోద్యమాన్ని బలపరచాలన్నారు. న్యాయవాది సంఘాధ్యక్షుడు పెరుమాళ్ న్యాయవాదులు, ప్రభుత్వోద్యోగులూ అంతా ఉద్యమంలో చేరాలని విజ్ఞప్తిచేశారు. ఫ్రెంచివారి పరిపాలన ఇక రోజులలో పడిందన్నారు. ఫ్రెంచిండియా ప్రభుత్వ రిపబ్లికాఖాలో ఒక ఉపశాఖకు పెద్దఅయిన సెల్వనాథన్ ప్రభుత్వోద్యోగు లంతా ఉద్యమంలో చేరాలనే అనుకొంటున్నారనీ, అయితే తమ భవిష్యత్తు గురించి సందేహపడుతున్నారనీ ఆ విషయంలో భారత ప్రభుత్వం హామీ ఇవ్వాలనీ అన్నారు.

రావీనదిలో పెద్ద వెల్లువ

చాలాగ్రామాలకు ముంపు ప్రమాదం

అమృత్‌సర్, జులై 18: రావీనదిలో పెద్ద వెల్లువవచ్చి, జేరా బాబా నానక్ సమీపంలోని చాలాగ్రామాలు కొట్టుకొనిపోయే ప్రమాదంలోవున్నట్లు ఇక్కడికి వార్తలువచ్చాయి. ఇంతవరకూ 30 లేక 35 గ్రామాలు వరదతాకిడికి గురిఅయాయనీ, నదికి ఒకమైలు దూరంలోగల అన్నిగ్రామాల ప్రజలూ పదిలమైన స్థలాలకు వెళ్ళిపోతున్నారు. అధికారులు తగు సహాయసదుపాయాలు చేయటానికివలసిన చర్యలు తీసుకొంటున్నారు. పొధితుల సహాయార్థం రాష్ట్రప్రభుత్వం రూ. 8000/-లు మంజూరుచేశారు. పంటలకు, నూతులకు చాలానష్టంకలిగింది.

పశ్చాన్‌కోటలో విపరీతవర్షాలవల్ల కొండిశీకులవాడలోని ఒకవంద కుటీరాలు కొట్టుకుపోయినవి. పశ్చాన్‌కోట-జలంధర్ మార్గంలో రైళ్ళ రాకపోకలు నిలిచిపోయినవి.

బంజర్ల ఆక్రమణదార్ల తొలగింపు

అనంతపురం రైతుసంఘ అధ్యక్షుని సూచన

అనంతపురం, జులై 17: బంజరుభూముల పంపిణీవిషయంలో ప్రభుత్వం భూముల ఆక్రమణదారులు ఈసాలు పంట మామూలు పూర్తిఅయిన తర్వాత వదులుకోవాలని వార్తలు ప్రకటించబడ్డాయనీ, అలాగయేపక్షంలో మరోవీడాదిపాటు బీదలకు ఎక్కువగా భూములు పంచటం సాధ్యంకాదనీ, ఈ ఉత్తర్వులను వెంటనే మార్చువేసి ఆక్రమణదారులైన భూస్వాములను తక్షణం తొలగనట్లు ఉత్తర్వులు ప్రకటించి, బీదరైతులకు ఈ ఫసలీనుంచే భూములను ఇచ్చేవిధంగా ప్రభుత్వంచెయ్యాలనీ అనంతపురంజిల్లా రైతుసంఘ అధ్యక్షుడు నీలం రాజశేఖరరెడ్డిగారు ఒక ప్రకటనచేస్తున్నారు.

విజయవాడ పట్టణ ఆరోగ్యం

అధికారుల సమాలోచనలు

విజయవాడ, జులై 17: విజయవాడ పట్టణం ప్రజారోగ్యశాఖ ఉద్యోగులు మొన్న సాయంత్రం పురపాలకసంఘాధ్యక్షులు డాక్టరు తెన్నేటి చలపతిరావుగారి అధ్యక్షతన సమావేశమై తమ విధుల నిర్వహణలో గల సాధక బాధకాలను చర్చించారు. పట్టణంలో పాకీవారు, రోడ్లు ఊడ్చేవారు తమ విధులపట్ల ఎక్కువ శ్రద్ధచూపించటంలేదని, నామమాత్రంగానే తమ పనులు చేస్తున్నారని ఆరోపణలు చేయబడినవి. విధి నిర్వహణపట్ల శ్రద్ధాసక్తులు వారిలో లోపిస్తున్నవని, అదిలేనివాడు ప్రజారోగ్యంశాఖ క్రమంగా పనిచేయజాలదనికూడ కొందరు విమర్శించారు.

పాకీవారు పాయఖానాదొడ్లు ఊడ్చి ఆ దగ్గరలోనున్న మురికి కాల్వలో కడుగుతుంటారని, ఇది చట్ట రీత్యా చేయకూడనిపని అనీ కాని ఆ కార్మికులలో ఆవిధి నిర్వహణశ్రద్ధ లేనంతకాలం దీనిని ఆరికట్టడం సాధ్యంగాదని మరికొందరు చెప్పారు.

ఈ చర్చలలో పురపాలక ఆరోగ్యశాఖాధికారి డాక్టరు సి. విజయయ్య, కమీషనరు శ్రీ పి. పిచ్చిరెడ్డి, పాకీ కార్మికుల నాయకుడు శ్రీ యల్. వి. రత్నంగారలుగూడ పాల్గొన్నారు. (స్వ. వి)

మూగ, చెవిటి పిల్లల పాఠశాల

కాకినాడలో ఏర్పాటు

కాకినాడ, జులై 18: కాకినాడ, ఆర్యసేజి భవనములో, ప్రభుత్వ యాజమాన్యంలో నడుపబడే మూగ, చెవిటి పిల్లల పాఠశాలకు ఈనెల 15 వ తేదీన, గోదావరి డివిజన్, పాఠశాలల ఇన్‌స్పెక్టరు శ్రీ వి. నారాయణరెడ్డిగారు ప్రారంభోత్సవము జరిపారు. ప్రత్యేకంగా తర్ఫీదుపొందిన ముగ్గురు ఉపాధ్యాయినులతో బడి ప్రారంభించబడింది. 50 మంది విద్యార్థులకు ప్రస్తుతం విద్యాబోధన సదుపాయాలున్నవి. చేతిపనులుకూడ నేర్పడానికి సౌకర్యాలుఏర్పాటుచేయబడుతున్నవి. ఆంధ్రరాష్ట్రంలో ఇట్టి పాఠశాలలో ఇదే మొదటిది.

సభలు - సమావేశాలు

ఇటీవల కురిసిన కుంభవృష్టి కారణంగా ఆహ్వానసం

ప్రవార్తలు

జగ్గయ్యపేట

జగ్గయ్యపేట బోర్డు హైస్కూలు పూర్వ విద్యార్థి సంఘం నాయకుడుగా అయి[illegible] విద్యార్థి శ్రీ బజే రామచంద్ర అధ్యక్షతన విద్యార్థి ఏ. [illegible]శ్వరరావ్ ఉపాధ్యాయుడు ఎన్నికయినారు. యీ ఎన్నికల [illegible]లో స్కూలు అసెంబ్లీ ఏర్పాటు జరిగింది. ప్రధానోపాధ్యాయుడు [illegible]హెచ్. వెంకటేశ్వర శర్మగారు [illegible]క వందనోత్సవం జరిపారు.

వేంపల్లె

పుదనపల్లి తాలూకా వేంపల్లి గ్రామంలోని వయోజన విద్యాకేంద్రంలో [illegible]నాల 15 వ తేదీన పంచాయితీబోర్డు అధ్యక్షుడు సుబ్బిరెడ్డిగారి అధ్యక్షతన [illegible]టలపండుగ జరిగింది. వయోజన విద్యాకేంద్రం ఉపాధ్యాయుడు పెద్దల విద్య అనే విషయంగురించి ప్రసంగించారు. వయోజన విద్యాకేంద్రంవారు "మనమే" అనేనాటకం ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయుడు ఎస్. రామప్పగారి కృతజ్ఞతాభివందనాలతో సభముగిసింది.

హిందూపురం

15-7-54 గురువారం సాయంత్రం [illegible]వామందిర పారస్వత సంఘ సమావేశము శ్రీ బసరాజుగారి అధ్యక్షతన జరిగెను. శ్రీ కల్లూరి సుబ్బారావుగారు అధ్యక్షులుగా, ప్రధానోపన్యాసకులుగా [illegible] కంకరంబాడి సుందరాచారిగారిని [illegible]క్షులకు పరిచయము చేశారు. తరువాత కవిగారు విద్యార్థి ఉపాధ్యాయుల [illegible]ద్దేశించి తెలుగు ప్రజలు తమ మాతృభాషను కొనగలసిన ప్రాధాన్యతను, విద్యార్థుల కనువగు కవిత్వములనుగురించి ఉపన్యసించారు. వారి రచనలలో [illegible]పైన "బుద్ధగీతము" నుండి కొంత [illegible]గము చదివి వినిపించారు. అధ్యక్షులు [illegible]తోషప్రజ్ఞానము, శ్రీ కల్లూరి సుబ్బారావుగారి వందన సమర్పణ, "జనగణమన" గీతముతో సభ ముగిసెను.

మెదరమెట్ల

[illegible]ంగోలు తాలూకా, మెదరమెట్ల గ్రామములో, మూతపముగా, గ్రంథాలయమును, ఏర్పాటుచేయు సందర్భము 17-7-54 తేది సాయంత్రం గ్రంథాలయ శాఖాలిక భవనమునందు, [illegible]న్న సీతారామయ్యగారి అధ్యక్షతన గ్రామయువకుల సమావేశము జరిగెను. సమావేశాధ్యక్షులు శ్రీ మన్నె రామయ్యగారు, గ్రంథాలయము, [illegible]యజన విద్య, మొదలగు విషయము[illegible] గురించి, వివరముగా మాట్లాడిన [illegible] గ్రంథాలయమునకు, "శ్రీ భారతీ [illegible]ంథాలయము, అను నామకరణ[illegible]సి పాలకవర్గముగా, యీ దిగువ [illegible]వారిని ఏకగ్రీవముగ ఎన్నుకొన్నారు. [illegible]యక్షులు కర్నాటి రామనాథం - [illegible]ర్యక్షులు, బలభద్ర యీశ్వరయ్య - [illegible]ధ్యక్షులు, మన్నె వెంకటరంగం-[illegible]కార్యదర్శి, మేదరమెట ఫణీతల్ప[illegible]-సహాయకార్యదర్శి, కర్నాటి [illegible]నారాయణ - కోశాధిపతి, మేదర[illegible]ట్ల సూర్యనారాయణ, కర్నాటి [illegible]గభూషణం, చలువాది సుబ్బారాయుడు, పంచేటి బసవలింగం, స్వయం[illegible]కుల శ్రీ రామచంద్రయ్య, శింగం[illegible]ని వెంకటేశ్వర్లు, కర్నాటి సత్యనారాయణ, కర్నాటి కోటయ్య, యీరి[illegible] పెదపిన్నయ్యగార్లు.

నెల్లూరు

ఇటీవల జరిగిన పురప్రముఖుల సమావేశంలో, నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహమును ఆగస్టు 15 తేదీకి పట్టణంలోని ఒక్క ప్రధాన కూడలిలో ప్రతిష్ఠించుటకు తీర్మానించబడినది. ఈ విగ్రహావిష్కరణకు, [illegible]రియో అంతర్జాతీయ యుద్ధ నేరస్థుల న్యాయస్థానంలో భారతదేశం తరపున న్యాయమూర్తిగా పనిచేసిన శ్రీ రాధాబినోద్ పాల్ గారిని ఆహ్వానించుటకు నిర్ణయిస్తూ, యీ కార్యక్రమనిర్వహణకు 15 మంది పురప్రముఖులతో కూడిన ఒక కమిటీనికూడా యేర్పరచారు.

* * *

ఆంధ్ర ప్రజాసోషలిస్టుపార్టీ హెచ్ఎన్ శ్రీ కోమ్మారెడ్డి సూర్యనారాయణ, శ్రీ బల్లారెడ్డివాయుడు, శ్రీ కె. [illegible] తిలక్ (యం. సి. ఎల్) గారలు యిద్దరికీ వచ్చినపుడు జరిగిన జిల్లా ప్రజాసోషలిస్టుపార్టీ సర్వసభ్య సమావేశంలో డా॥ రాంమనోహర్ లోహియా అరెసుకు బల్లారిలో 144 సెక్షన్ అమలుపరిచినందుకు తీవ్ర అసమ్మతి తెలియపరుస్తూ తీర్మానములు చేయబడినవి. సమావేశములకుదాదాపు 100 మంది కార్యకర్తలు పాల్గొని పార్టీని పటిష్టపరచవలసిన పద్ధతులు, యితర విషయములు చర్చించారు.

చేనేత పరిశ్రమ-బట్టల మిల్లులు

[శ్రీ ప్రగడ కోటయ్య యం. ఎల్. ఏ.]

క్రొత్తగా ఏర్పడిన ఆంధ్రరాష్ట్రంలో 2 కోటలకు పైగా ప్రజలున్నారు. వారికు సంవత్సరానికి సగటున 15 గజాలు చొప్పున లెక్కవేసే యీ నూతన రాష్ట్రములోని జనాభాకు సాలుకు కావలసిన మొత్తము వస్త్రము 30 కోట్ల గజములకు మించదు. ఇటువంటి పరిస్థితులు, ప్రజల ఆదాయం, సాంఘికాచారములు, వస్త్రధారణా భ్యాసములు నుబట్టి చూచినయెడల మున్ముందు కూడా తలకు సాలుపరి సగటున 15 గజాలకు మించదని బోధపడుతుంది. ఈ సందర్భంలో, గమనించతగిన మరొక ముఖ్యవిషయ మేమంటే-భారతదేశము మొత్తముపై వస్త్రమునియోగము లెక్కకు తీసికొన్నప్పటికిని, తలకు సాలుపరి వాడికము 15 గజాలకన్నదూ మించలేదు. ఇటీవల చేయబడిన విస్తరణలేని బట్టలమిల్లులు ఇంకా ఎక్కువ వస్త్రమును తయారుచేయగలగవచ్చును. కాని ప్రజలు మాత్రం ఇంకా ఎక్కువ వస్త్రమును వినియోగించే స్థితిలో లేరు.

తలకు సాలుకు 15 గజాల చొప్పున ఆంధ్ర రాష్ట్రానికి సాలుకు కావలసిన మొత్తము వస్త్రము 30 కోట్ల గజాలే. అదృష్టవశాత్తు మనరాష్ట్రములో బట్టలమిల్లు లేపి లేవు. ఫ్యాక్టరీలలో గాని, లేక కుటీర పరిశ్రమల ప్రాతిపదికపైగాని పని చేస్తున్న పవరు మగ్గాలు ఈ రాష్ట్రంలో చాలా తక్కువ. తూర్పు గోదావరి జిల్లా యండలి పెద్దాపురంలోను, అనంతపురం జిల్లాయండలి రాయదుర్గంలోను కొన్ని పవరు మగ్గాలు పనిచేస్తున్నాయి.

అంతేకాక, మన రాష్ట్రంలో ఎక్కువగా నూలు మిల్లులుకూడ లేవు. చెప్పుకో తగిన నూలు మిల్లులు మూడే వున్నవి. ఇవన్నీ ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం నెలకొల్ప బడినవే. అవి:—

1. రాయలసీమ టెక్స్‌టైల్స్, ఆదోని (కర్నూలు జిల్లా); దీనిలో 15000 మరకదుళ్లున్నవి.
2. హేమలతా టెక్స్‌టైల్స్, నంబూరు (గుంటూరు జిల్లా); 12000 మరకదుళ్లు.
3. ఆంధ్ర కో ఆపరేటివు స్పిన్నింగు మిల్సు, గుంతకల్లు (అనంతపురం జిల్లా) 12000 మరకదుళ్లు.

ఇవికాక చిన్న మిల్లులు మూడున్నాయి:—

1. ఆదోని కాటన్ మిల్స్, ఆదోని,
2. సత్యనారాయణ స్పిన్నింగ్ మిల్సు, రాజమండ్రి, 3. రామచంద్ర స్పిన్నింగ్ మిల్సు, పందలపాక తూర్పు గోదావరిజిల్లా.

ఈ ఆరింటిలోనూ కలసి మొత్తము మరకదుళ్లు 5ర,000 లకు మించిలేవు.

ఈ మిల్లులన్నీ 30 నెంబరులో పుసే నూలు తయారు చేస్తున్నాయి. వీటన్నిటి ఉత్పత్తి కలసి నెలకు 2000 బేళ్ళు మాత్రం. మున్ముందుకూడ ఇంతకంటే పెరిగే అవకాశంలేదు. ఆంధ్రదేశంలో పనిచేస్తున్న 3 లక్షల మగ్గాలకు నెలకు కనీసం 10,000 బేళ్ళు నూలు రకరకాల నంబర్లలో-ముఖ్యంగా 40 నంబరు, అంతకు తక్కువ నంబర్లు-కావలసివున్నది.

ఈ తక్సీళ్లన్నీ మూస్తే-ఆంధ్రలో వెంటనే నూలుమిల్లులు కొనో, బట్టలమిల్లులు కొనో, లేక కంపోజిటుమిల్లులు కొనో స్థాపిస్తే చాలా లాభాలు వస్తాయని తెలివిగల ఏ పెట్టుబడిదారుకైనా తోచకమానదు. నిజానికి ఇంతటి సూచన ఆ సక్తికల కొన్ని వర్గాలనుండి పూర్వం వచ్చివున్నది కూడ.

కాని, ఇట్టి ప్రయత్నం చాలా అపాయకరంకూడ. ఇట్టి అపాయం కలుగకుండ రాష్ట్రప్రభుత్వమూ ప్రజలూ శక్తికొలది ఎదుర్కొనవలసివుంది. యీ రాష్ట్రంలో ఇప్పుడు 3 లక్షల చేనేత మగ్గాలు పనిచేస్తున్నాయి. ఒక్కొక్క మగ్గం నెలకు పందిగజాల బట్ట తయారు చేస్తుందనుకొన్నప్పటికిని, (నిజానికి, తరగకుండ పని వున్నట్లయితే ఒక చేనేత పారిశ్రామికుడు నెలకు 200 గజాల బట్ట తయారుచేయగలడు.) 3 లక్షల మగ్గాలమీద నెలకు 8 కోట్ల గజాల గుడ్డ తయారవుతుంది. అంటే సాలుకు 86 కోట్ల గజాల వస్త్రము తయారవుతుందన్నమాట. కనుక రాష్ట్రం మొత్తానికి కావలసిన వస్త్రముకంటే 6 కోట్ల గజాల వస్త్రం అదనంగా మన మగ్గాలు యథేచ్ఛగా పరిశ్రమను రక్షించటానికి మిల్లుయజమానులు అంగీకరించని పక్షంలో, మిల్లులను రక్షించటానికి జపాను, అమెరికా, ఇంగ్లాండులనుండి వచ్చే చౌక వస్త్రాన్ని ఎందుకు మాకు లభించకుండా చెయ్యాలి అని వినియోగదారులు అడుగవలసి వుంటుంది.

ఇక్కడ ఒక విషయం వినియోగదారులు జ్ఞాపకం చేయవలసివుంది. మిలు నూలు, మిల్లు బట్టల పై కంట్రోళ్లు ఎత్తివేసినప్పుడు వాటి ధరలు బాగా పెరిగినవి. అధికధరలతో కొన్న నూలుతో నేసిన చేనేత వస్త్రాలు, ఆదరకొలమిలు వస్త్రాల ధరలకంటే చౌకగా వున్నాయి. మిల్లు వస్త్రములు చౌక అని మిలు యజమానులు చేస్తున్న ప్రచారం, ప్రజాసామాన్యంలో యేర్పడినఅభిప్రాయం తప్పు అనీ ఇందువలన బుజువౌతున్నది. నూలు న్యాయమైన ధరలకు సరఫరా చేసినట్లయితే, చేనేత పరిశ్రమను నిర్మూలించేస్తూ మిల్లులకు అనవసర రక్షణ యివ్వవలసిరావుంటే తమ కుటీరాలలో చేనేత మగ్గాలపై పనిచేస్తున్న చేనేత వారే మిల్లు వస్త్రాలకంటే చౌకగా వస్త్రాన్ని ఉత్పత్తిచేసి సరఫరా చేయగలరనుట నిర్వివాదాంశము. అనేక రకాల దుబారా ఖర్చులతో కూడుకొని వున్న పెద్దమిల్లులు, ఫ్యాక్టరీల కంటే, వికేంద్రీకరణ విధానముద్వారా కుటీరములలో వస్త్రము తయారు చేయుటయే చౌక అనే సంగతి అన్నిదేశములలోని పారిశ్రామిక వేత్తలు, ఆర్థికవేత్తలు వేడు గుర్తిస్తున్నారు. అందుచేత ధైర్యశాలియైన శ్రీ ప్రకాశంపంతులు గారి సారథ్యం-క్రింద-బట్టలమిల్లుల విస్తరణ దేశక్షేమమునకే భంగకరమని ఆయన పూర్వమే గుర్తించియుండిన కారణంగా ఆంధ్రప్రభుత్వం ఈ రాష్ట్రములో బట్టలమిల్లులు నెలకొనకుండా చూడగలదని, రాష్ట్రంలో ఇంకా ఎక్కువమందికి పనికల్పించి మిల్లు వస్త్రముకంటే చౌకగా బట్టలు సరఫరా చేయగల చేనేతపరిశ్రమకు అవసరమైన రక్షణ కల్పించగలదనీ ఆశిస్తున్నాను.

నందిగామ తాలూకా అభివృద్ధి పనులు

తాలూకా కాంగ్రెసు సంఘ విజ్ఞప్తి

నందిగామ, జూలై 16: జగ్గయ్యపేట తాలూకాఫీలులో పబ్లిక్ వర్కుజిరీ పెట్టించాలనీ, నందిగామలోని పశువుల ఆసుపత్రికి భవన నిర్మాణం చేయించాలనీ, నందిగామలో మూత వేయబడి ఉన్న ఆసుపత్రి భవనాలను వెంటనే తెరిపించాలనీ, కొనవరం ఆనకట్టనుంచి జగ్గయ్యపేట, పేరుమామిడ్డ చెరువులకు నీరు వచ్చే ఏర్పాటు చేయించాలనీ ఒక నుదీర్ఘ విజ్ఞప్తిని కృష్ణాజిల్లా కలెక్టరుకు నందిగామ తాలూకా కాంగ్రెసుసంఘం సమర్పించింది.

ఈ మెమోరాండంలో ఇంకా ఇలా వివరించారు.

"నందిగామ తాలూకా కృష్ణాజిల్లాలో చాలా వెనుకబడిన ప్రాంతం. ఈ తాలూకాలోని ఈ క్రింది పనులను ప్రధానంగా వెంటనే జరపాలి.

"రహదార్లు-తాలూకా మధ్యనుంచి పోయే నందిగామ - జగ్గయ్యపేటవరకు గల రోడ్లుకు వెంటనే తారువేయించి, కంచికచర్ల - జయంతిరోడ్డులో మిగిలిన భాగాన్ని మంజూరు చేసి వెంటనే వేయించాలి. జిల్లాబోర్డు హాయాములో ప్రారంభించబడిన నందిగామ-పొక్కునూరు, నందిగామ-జొన్నలగడ్డ, నందిగామ - కోనాయిపాలెం, కంచికచర్ల కూడలిరోడ్డు, కంచికచర్ల-చెరువుకట్లు, కంచికచర్ల-గొట్టిముక్కల, కీపర-యేటూరురోడ్లను పూర్తిచేయించాలి.

"ఉన్నతపాఠశాలలు - కంచికచర్ల, పెనుగంచిప్రోలు, చింతలపాడు, వీరులపాడు, కొణకంచి, నడిగూడెం, వత్సవాయిలలోని ఉన్నతపాఠశాలల తాలూకా భవనాల నిర్మాణం జరగవలసినచోట త్వరలో చేయించాలి. చింతలపాడులో కుర్రాలు హైస్కూల్ ప్రారంభించి పాఠశాలను నిలపాలి. నందిగామ హైస్కూలుకు కొత్తగా కావలసిన గదులను వెంటనే నిర్మించటానికి పూనుకోవాలి.

"ఆసుపత్రులు - నందిగామలో గల పశువుల ఆసుపత్రికివచ్చు పశువులకు పెద్దగా లేక చాలా యిబ్బంది పడుచున్నారు. ఇక, నందిగామలో ప్రభుత్వంవారు రెండులక్షల రూపాయలు ఖర్చుచేసి కట్టించిన భవనాలు ఇంకా మూయబడే ఉన్నాయి. ఈ భవనాలను వెంటనే తెరిపించాలి. పాత ప్రసూతి వైద్యశాలకు స్త్రీ వైద్యురాలను నియోగించాలి."

శృంగవరపుకోట ప్రజావసరాలు

సమితి అభ్యర్థన

శృంగవరపుకోట, జులై 18: శృంగవరపుకోట తాలూకాలోని తామరపల్లి-సీతమ్మపేట, శృంగవరపుకోట-భీమసింధిరోడ్డును హైవేస్ శాఖద్వారా మరమ్మతు చేయించాలనీ, గోస్తనీనదికి గోపాలపల్లివద్ద ఒకవంతెన కట్టించాలనీ, ఏజెన్సీ రైతుల ఉపయోగార్థం 'వ్యవసాయడిపో', సుతెరవాలనీ ఉపముఖ్యమంత్రి, నీలం సంజీవరెడ్డి, వ్యవసాయమంత్రి పి. తిమ్మారెడ్డిగారలకు అభ్యుదయ సమితి ఒక విజ్ఞప్తిని సమర్పించింది.

గుంటూరు హిందూ కళాశాలలో విద్యార్థుల సంఖ్య హెచ్చింపు

మద్రాస్‌లోని ప్రభుత్వకార్యాలయాల మార్పు

దృష్ట్యా సిండికేట్ అనుమతి

వాలేరు, జూలై 19: గుంటూరులోని హిందూ కళాశాలలో చేరు విద్యార్థుల సంఖ్య పరిమితిని 5% హెచ్చించటానికి ఆంధ్రవిశ్వ విద్యాలయ సిండికేటు నిర్ణయించింది. ఆంధ్ర విశ్వవిద్యాలయ అధికారం కిందవున్న ఫస్ట్ గ్రేడు కళాశాలలకు అన్నిటికీ 1750 విద్యార్థుల (ఒక్కొక్క కళాశాలలో) వంతున గరిష్ఠసంఖ్య యిదివరలో నిర్ణయించబడి వున్నది. దీని మీద యిప్పుడు 5% హెచ్చింపు జరుగుతుంది.

ఆంధ్ర హైకోర్టు స్థాపనవల్ల, మద్రాసులోని కొన్ని ఆంధ్ర కార్యాలయాల తరలింపు జరగగలదన్న భావనతో యీ హెచ్చింపుకు అనుమతించడమైనదని విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ వి. యస్. కృష్ణ చెప్పారు.

సెకండ్ గ్రేడ్ కళాశాలలకు నిర్ణయించబడిన గరిష్ఠసంఖ్య 1200 అయితే సెక్షన్‌కు 100 మంది చొప్పున ప్రత్యేకించి అదనంగా అవసరమయిన అధ్యాపకులను, నియమిస్తే నిర్ణయించబడిన పరిమితిని మించి చేర్చుకొనవచ్చిన్న మాత్రంకూడ సిండికేటు ఆమోదించింది.

కాకినాడలోని కళాశాలలో "క్షిప్ర విధానం"మరో సంవత్సరంకొనసాగించుటకు (భవన నిర్మాణం ఆలస్యమయినందువ) అనుమతించబడింది. ఎక్కువమంది విద్యార్థులను చేర్చుకొనటయితే వారికి బోధనా సౌకర్యాలు కలుగజేసే విషయమై అదనపు అధ్యాపకులను నియమించుటకు కొన్ని నిబంధనలు సూచించబడినవి.

ఎక్కువమంది విద్యార్థులను చేర్చుకొనివ్వాలని కళాశాలలు కోరినందున ఆంధ్ర విశ్వవిద్యాలయం యీ నిర్ణయాలు తీసుకొనవలసి వచ్చింది.

(ఆలా చేర్చుకొనే విషయంపై విశ్వవిద్యాలయానికే అంతిమ నిర్ణయమని ఆంధ్ర విద్యాశుంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు కర్నూలులో పత్రికా విలేఖరులనొద్దటి వెల్లడించిన సంగతి పాఠకులకు విదితమే.)

సిండికేటు సమావేశం శ్రీ వి. యస్. కృష్ణా అధ్యక్షతన రెండురోజులు జరిగి నిన్నటితో ముగిసింది. (స్వ. వి)

'గీత పనివారి ఉద్యమం ఆగదు'

శ్రీ లచ్చన్న ప్రకటన

అత్తిచూంపేరి, జూలై 16: అసెంబ్లీ నిర్ణయాన్ని పాటించని ప్రభుత్వం సక్రమమార్గాన నడి చేవరకు గీత పనివారలు పోగిస్తున్న ఉద్యమం ఆగదని శ్రీ టి. సి. రాజన్ గారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు.

కొత్తంపల్లి కార్యక్రమంఅనంతరం శ్రీ లచ్చన్నగారు రాజగోపాల్ నాయుడు, దొరస్వామినాయుడుగార్లతో కలసి ఇచటకు వచ్చారు.

శ్రీ లచ్చన్నగారిని సభికులకు అధ్యక్షులు పరిచయం చేసి గీత పనివారల ఉద్యమం వివరించారు. శ్రీ చంద్రకృష్ణగారు జాతీయగీతాలు పాడారు. గురప్పనాయుడు గారు స్వాగతమిచ్చారు.

లచ్చన్నగారు మాట్లాడుతూ ప్రభుత్వం చెప్పేదొకటి, చేసేదొకటి అని విమర్శించారు. నీటి తీర్వ హెచ్చింపును నిరసించారు. నిష్పాక్షికమైన రామమూర్తి కమిటీ సిఫార్సులను త్రోసిరించడం ప్రభుత్వానికి తగదని హెచ్చరించారు.

పిదప క్రియాతులు చిరంజీవులు, రాజగోపాల్ నాయుడుగార్లు మాట్లాడారు. శ్రీ గురప్పగారు వందన సమర్పించారు.

అమృతరావుగారి నిరాహార దీక్ష

బందరు, జూలై 19: భావదేవరలో మాజీ సైనికులకు కేటాయించబడిన భూముల విషయంలో వచ్చిన వివాదాల పరిష్కారం సందర్భంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వైఖరిపట్ల అసమ్మతిసూచకంగా యీ పట్టణంలోని రాబర్టుపేట వల్లూరు రాజమేడలో అమ్మనపలి అమృతరావ్ గారు నేటివుదయం నుంచి ఆమరణ ప్రాయోపవేశం ప్రారంభించారు. మాజీ సైనికుల కోరికలను వివరించుతూ రాష్ట్రపతికీ, రక్షణశాఖ మంత్రికీ, ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రికీ విజ్ఞప్తులు పంపించారు.

వానలపల్లి యండగండి ప్రాంతంలో నష్టం

యండగండి, జూలై 16: ఈనెల 9 వ తేదీన కురిసిన కుంభవృష్టి కారణంగా యనమదుర్రు కాలవకు తూర్పు వైపున ఉన్న మయిప, యండగండి, కొండపాడు, తూడూరు, గగరపర్రు మొదలయిన గ్రామాలలో సుమారు అయిదువేలఎకరాలలో నాలుగుఅడుగుల నీళ్లు నిలిచినయ్. ఉడ్పిన చేలకు చాలా నష్టం సంభవించింది. వారుమట్లు మునిగిపోయినయ్.

ఈనాంరైతుల రక్షణకు ఆర్డినెన్సు

వెంటనే అమలు జరపాలని లచ్చన్నగారి ప్రకటన

తిరుపతి, జూలై 18: ఈనాంరైతులకు సహాయపడాలని ప్రభుత్వానికి నిజంగా శ్రద్ధవుంటే శాసనసభ సమావేశ మయ్యేవరకూ వేచివుండకుండా ఈనామ్‌రైతుల రక్షణకు ప్రభుత్వం వెంటనే ఆర్డినెన్సు అమలు జరపాలని కృషికార్మిక పార్టీ నాయకుడు శ్రీ గొతు లచ్చన్నగారు అన్నారు.

ఆంధ్రలో ఈనామ్‌రైతుల దుస్థితి, ముఖ్యమంత్రి ప్రకాశం పంతులుగారి పత్రికావిలేఖరుల సమావేశంలో చేసిన ప్రకటనగురించీ లచ్చన్నగారు ఇలా అన్నారు:

"ఈనామ్‌రైతులను ఇప్పటికే పెద్దపెట్టున భూములనుంచి వెళ్ళగొడుతున్నారు. ఈనామ్‌రైతుల రక్షణకు వెంటనే ఆర్డినెన్సు అమలు జరపాలని కిందటి శాసనసభా సమావేశంలో పట్టు పట్టగా ఈ సందర్భంలో రాష్ట్రపతి అనుమతికి వ్రాశామనీ, ఆ అనుమతి రాగానే ఆర్డినెన్సు అమలు జరుపుతామనీ మంత్రి వాగ్దానంచేశారు. రాష్ట్రపతి ఆమోదంవచ్చి నెలకుపైగా అయింది. కనుక నిజంగా ఈనామ్ రైతుల రక్షణవిషయంలో ప్రభుత్వానికి శ్రద్ధవుంటే శాసనసభా సమావేశ మయ్యేవరకూ ఆగకుండా వెంటనే అందుకు అవసరమయిన ఆర్డినెన్సు అమలు జరపాలి."

మద్యనిషేధచట్ట ఉల్లంఘనోద్యమం గురించి పత్రికా విలేఖరుల గోష్ఠిలో ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారు చేసిన ప్రకటన లచ్చన్నగారిదృష్టికి తీసుకురాగా ఆయన యిలాఅన్నారు:

"ప్రకాశంగారు ఆలోచిస్తున్నట్లు కొత్తగా సంఘాన్ని నియమించవలసిన అవసరంలేదు. రామమూర్తి కమిటీవారి సిఫార్సులపై శాసనసభ చేసిన తీర్మానాలపట్ల మంత్రివర్గం అవలంబిస్తున్న వైఖరిదృష్ట్యా చూస్తే కొత్తకమిటీవల్ల పరిస్థితి బాగుపడుతుందా అనేఅనుమానం కలుగుతున్నది. కనుక రామమూర్తి కమిటీ నివేదికపై శాసనసభ చేసిన తీర్మానాన్ని ప్రభుత్వం అమలుజరపవలసినదిగా ఆదేశించాలి తప్పా అధికారం నుంచి వైదొలగవలసినా వైదొలగాలి. అసెంబ్లీచేసిన తీర్మానాన్ని అమలుజరపకుండా అధికారంలో ఉండడం ప్రజాస్వామిక సూత్రాలకూ సంప్రదాయాలకూ విరుద్ధం. సహకార సంఘాలద్వారా తాటివెల్లమును తయారు చేయించే ప్రణాళిక ప్రభుత్వానికి కొత్తదికాదు. పదేండ్లనుంచీ ఇట్టిపనులు సహకార సంఘాలు పనిచేస్తున్నవి. కనుక ముఖ్యమంత్రి ప్రకటనలో కొత్తసంగతి ఏమీలేదు. కళ్ళనీళ్లు తుడవడానికే ఆయన ఆలా చెప్పారని నా అభిప్రాయం. ప్రణాళికలో నాకేమీనమ్మకం లేదు.

ఇండో-చైనా

యుద్ధ విరమణ పర్యవేక్షణ సంఘం

ఇండియా, కెనడా, పోలెండుల సభ్యత్వం

జినీవా, జూలై 19. ఇండోచైనాలో యుద్ధవిరమణపైపర్యవేక్షణచేయడానికి ఏర్పరచే అంతర్జాతీయ సంఘంలో సభ్యులుగా వ్యవహరించడానికి ఇష్టపడేదీ లేనిదీ తెలుపవలసిందినికోరుతూ జినీవానుంచి ఇండియా, పోలండ్, కెనడాలకు తంతివార్తలు పంపబడినవని 9 రాజ్యాల సమావేశానికి సన్నిహితమైన వర్గాలద్వారా తెలుస్తుంది.

ప్రాంతీయ ట్రాన్సుపోర్టు సంస్థలు

ప్రభుత్వ నియామకం

కర్నూలు, జూలై 19: రాష్ట్రంలోని ప్రతిజిల్లాలోనూ ప్రాంతీయ ట్రాన్సుపోర్టు సంస్థలను (రీజినల్ ట్రాన్సుపోర్టు అథారిటీ) ప్రభుత్వం నిర్మించింది.

తూర్పుగోదావరి, కృష్ణా, గుంటూరుజిల్లాలలో ఈ సంస్థలలో జిల్లామేజిస్ట్రేట్ (అధ్యక్షుడు), జిల్లాపోలీసు సూపరింటెండెంటు (ఉపాధ్యక్షుడు), డివిజినల్ ఇంజినీర్ (హైవేస్) ఉంటారు.

పర్షియా నూనె విక్రయ ఒప్పందం

(1 వ పేజీ తరువాయి)

ప్రపంచ నిపుణులలోకి రాదు.

మొత్తం ఉత్పత్తిఅయిన నూనెలో 12½% సుంకానే స్వయంగా అమ్ముకునే అవకాశం పర్షియా ప్రభుత్వానికి ఇవ్వబడుతుంది. పర్షియా ప్రభుత్వంలోగడిన కాంట్రాక్టులు వ్రాసుకున్న ఇటలీ, జపాను కంపెనీలకు, పర్షియా దగ్గర పరాసరిగా సరుకు కొనవలసుగల్గిన వారికీ, పర్షియా ఈసరుకును అమ్ముతుంది.

అబదాన్ నూనె శుద్ధికేంద్ర, నూనె గనుల నిర్వహణ విషయంలోకూడ ఒప్పందం కుదిరింది. గనుల పరిశోధన, త్రవ్వకం, పరిశుద్ధి నిర్వహణలను జరిపించేందుకు 7 గురుడైరెక్టర్లతో ఒకకంపెనీ ఏర్పాటవుతుంది. ఈ 7 గురిలో ఇద్దరు పర్షియను ఉంటారు. ఈ కంపెనీ పర్షియాలో రిజిస్టరు అవుతుంది కాని, హాలెండ్‌లో స్థాపించబడనుంది. (ఇన్ కార్పొరేటెడ్)

మరో ప్రపంచ యుద్ధ భయం

హెచ్చిందని బర్మా ప్రధాని భావన

రంగూన్, జూలై 19: ఎవరేమి చెప్పినా మూడవప్రపంచయుద్ధం పంథించే అవకాశం తగ్గలేదనీ, పైగా ఆ అవకాశం హెచ్చిందనే తమ అభిప్రాయమనీ బర్మాప్రధాని యూనూ అన్నారు. అయుధాలకోసం సాయుధ బలాలకోసం పోటాపోటీలు పడుతూండటం కనపడుతూనే ఉన్నదన్నారు.

జనరల్ అంగ్ సాన్ ప్రభృతులు 7 గురు 7 సంవత్సరాలక్రితం యీరోజు హత్య చేయబడ్డారు. ఈ రోజు మన కర్మయోగి అత్మబలిదానమిచ్చిన వారి సంస్మృతి దినంగా పరిగణిస్తున్నారు. ఆ సందర్భపు సభలోయూనూ ఉపన్యసిస్తూ ఈ అభిప్రాయం వెల్లడించారు. ఆయన ఇంకా ఇట్లు అన్నారు: మూడవ ప్రపంచయుద్ధం అనేదేవస్తే యూరోపులో ప్రారంభమవుతుందని ఇదివరలో అంటూవుండేవారు. ఇప్పుడు ఆ అభిప్రాయం మారిపోయింది. ఆగ్నేయాసియాలోనే అది అంటుకోవచ్చునని అభిప్రాయపడుతున్నారు. ఆ మహాస్థిలో పాల్గొనేవారు, పాల్గొనవారు, దగ్గరవారు, దూరపువారు అన్నవిభేదమేమీ లేకుండా యావత్ప్రపంచాన్నీ చుట్టబెడుతుంది. అందుకనే ప్రపంచమంతటా మూడవ ప్రజల యుద్ధం అంటే హడలిపోతున్నారు. ఒకవేళ అంగ్లో అమెరికన్ సూత్రా, మరోవేపు సోవియట్ సూత్రా రెండూ మళ్లా ఒకదానినొకటి నాశం చేస్తుందనే విపరీతభయంలో వున్నందున ప్రపంచయుద్ధాన్ని నివారించటం మంచిది పాధ్యం కాదు. ఈ అనుమానం పెరిగినకొద్దీ అయుధాలు మరింత కోపోద్రిక్తులు అవుతున్నాయి. ఈ నాడు అమెరికా జనరైతాంగ సభ్యత కొనవచ్చే శక్తిత్వం [illegible] అంటే గత యుద్ధంనాటి, అత్మబాధ్యతలకూ, మిత్రరాజ్యాలకూ వుండినదానికన్నా తీవ్రతరమైనదని [illegible] సోంది. బర్మా తటస్థదేశం. అమెరికా సైనాలు రెండింటియెడలా మనకేమీ రాగద్వేషాలు లేవు. వాటి చిట్టచివరి లోపాలు, విశిష్టతలు అన్నీ మనకు తెలుసు. ప్రపంచంలో ఏ దేశమూ కూడా లోపాలు లేకుండా వుండదు. అట్లాగే మంచి అనేది ఏమాత్రం లేకుండా అన్ని దుష్టగుణాలూ, ఒక చోటా వుండవు.

రాకపోకలు

మద్రాసు, జూలై 19: జేమ్సుతో దంపతులు నిన్న రాత్రి తిరుచిరాపల్లి వెళ్ళారు.

ఆంధ్రరాష్ట్ర ఉపముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారు ఈ ఉదయం విమానంలో బాగపురం వెళ్ళారు.

ఆంధ్ర రెవెన్యూబోర్డు సభ్యులు కె. ఎం. ఉన్నికృష్ణగారు యీ ఉదయం కడప వెళ్ళారు.

స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టరు ఆఫ్ ధార్మపురం రాఘవరెడ్డిగారు నిన్నను సామర్లకోటనుంచి మద్రాసు వచ్చారు.



కిర్లోస్కర్ "కళ్యాణ్" పవర్ డిటాచ్‌డ్ రేటర్

ఒక గంటలో 75 నుండి 80 బస్తాలు వేరుశెనగ పొట్టు తీయుటకు 6 నుండి 8 B.H.P. ఇంజను కావలెను

వివరములకు వ్రాయవలెను.

కిర్లోస్కర్ బ్రదర్సు లిమిటెడ్,
కిర్లోస్కర్‌వాడి. (కె. పి. ఆర్)

బ్యాంక్ ఆఫ్ బరోడా, లిమిటెడ్.
(స్థాపితము: 1908)

అనుమతిపొందిన మూలధనం	....	రు. 2,40,00,000
జారీచేసి, వసూలైన మూలధనం	....	రు. 2,00,00,000
చెల్లింపబడిన మూలధనం	....	రు. 1,00,00,000
రిజర్వు నిధులు	....	రు. 1,28,00,000

హెడ్ ఆఫీసు: బరోడా

మద్రాసు ఆఫీసు: 8, ఎల్లబ్బాలుచెట్టి వీధి, మద్రాసు 1.

1 నుండి 12 నెలలవరకు చిన్నవాయిదా డిపాజిట్లు అంగీకరింపబడును.

దరఖాస్తుమీద వడ్డీరేట్లు తెలుసుకొనవచ్చును.

సేవింగ్సు బ్యాంక్ ఆకౌంట్లు: వంద నకు 2% వడ్డీ ఇవ్వబడును. వారమున కొకసారి విత్‌డ్రాయల్సు - అయితే విత్‌డ్రాచేయు మొత్తమునకు పరిమితిలేద

రేడియో

బుధవారం, జులై 21

విజయవాడ

ఉ॥ 6-55 స్వాగతం 7 తెలుగు వా. 7-15 మద్రాస్ (బి) వలె 7-30 మద్రాస్ వలె 8 ఆంగ్ల వా.

మ॥ 12-30 మధ్యమిక పాఠశాల విద్యార్థులకు. 1 (బి) వలె 1-30 (ఎ) వలె 1-40 హిందీ వా॥ 1-50 తెలుగు వా॥ 2 (బి) వలె 2-15 ఉన్నత పాఠశాల విద్యార్థులకు.

సా॥ 4 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు. 5-30 డి. సూర్యప్రభ (బి) 6 సంగీతశిక్షణ 6-15 ప్రాంతీయ వా॥ 6-25 స్థానిక ప్రకటనలు 6-30 గ్రామాల కార్యక్రమం 7 తెలుగు వా॥ 7-15 పురాణ కాలక్షేపము. 7-30 పి. లీల (బి) 7-45 వాగ్గేయకారులు-మూలకుల (ప్రసంగం) 8 ఋణానుబంధము (నాటిక) పంతుల శ్రీరామశాస్త్రి. 8-30 నేషనల్ ప్రోగ్రాం. విద్యార్థులూ రాజకీయాలు (ఆంగ్లమున ప్రసంగం) పి. పి. రామస్వామిఅయ్యర్-ఢిల్లీ రిలే 8-50 (బి) 9 ఆంగ్ల వా॥ 9-15 భజన్ (బి) 9-30 డి. సూర్యప్రభ (ఎ) 10 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

ఉ॥ 6-55 స్వాగతం 7 వాద్య సమ్మేళనము 7-15 తమిళమున వా॥ 7-30 ఆర్. జయలక్ష్మి వీణ 8 ఆంగ్లమున వా॥.

12-30 మాధ్యమిక పాఠశాల (తమిళం) 1 మహిళామండలి (తమిళం) 1-30 (బి) 1-40 హిందీలో వార్తలు 1-50 (బి) 2 తమిళమున వా॥ 2-10 (బి) వలె 2-15 ఉన్నత పాఠశాల (తమిళం).

సా॥ 4 ప్రాథమిక పాఠశాల (తమిళం) 4-30 పాశ్చాత్యసంగీతం (బి) 5-30 ఎస్. రంగనాయకి 6 ఆంగ్లమున వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు వా॥ (తమిళం) 6-25 ముత్తయ్యభాగవతార్ కృతులు 7 ప్రసంగం (తమిళం) 7-15 తమిళమున వా॥ 7-30 జంత్రపమ్మేళనం 7-45 గోష్ఠి (బి) 8-05 టి. డి. శంకరయ్యర్ (వయొలిన్) 8-30 నేషనల్ ప్రోగ్రాం (ఢిల్లీరిలే) 8-50 (బి) వలె 9 ఆంగ్లమున వా॥ 9-15 ఎస్. ఎల్. జానకి లాస్ క్లాసికల్ 9-45 (బి) వలె 10-30 ప్రసారసమాప్తి.

మద్రాస్ (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 గీతగోవిందం (శ్లోకం రాగమాలిక) వసంతా రాఘవేందర్ 7-30 (ఎ) వలె.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 1 (బి) 1-30 ఆంగ్లమున వార్తలు 1-40 (బి) 1-50 తెలుగున వార్తలు 2 గోటువాద్యం. నిలయవిద్యార్థులకు 2-15 ఉన్నత పాఠశాల విద్యార్థులకు.

సా॥ 4 ప్రాథమికపాఠశాల విద్యార్థులకు, 4-30 (ఎ) వలె.

5-30 (ఎ) వలె, 6-15 ప్రాంతీయ వా॥ 6-25 లలితగీతం-ఎం. సత్యం, 6-30 గ్రామకార్యక్రమం, 7 తెలుగున వా॥ 7-15 పురాణ కాలక్షేపము, 7-30 (ఎ) వలె, 7-45 వాగ్గేయకారులు-మూలకులు: త్యాగరాజ-పోతన భాగవతము ((ప్రసంగము), 8 ఋణానుబంధము-నాటిక, 8-30 ఎ. వంజళం, 9 ఎ. వలె, 9-45 గానలహరి, 10-30 ప్రసారసమాప్తి.

హైదరాబాదు

ఉ॥ 6-55 సుప్రభాత్ 7 తెలుగున వా॥ 7-15 యు. కృష్ణమూర్తి, 7-45 భజలే, 8 ఆంగ్లమున వా॥ 8-15 హిందీలో వా॥ 8-30 ఖయాల్, 8-45 భజలే, గీత్.

మ॥ 12-30 భజన్లాల (బి), 12-50 మరాటీలో వా॥ 1 (బి) 1-10 గీతమంజరి 1-50 తెలుగున వా॥ 2 పాఠశాల కార్యక్రమం.

సా॥ 5-30 చేక్ మహబూబ్ గీతావళి 5-45 సంగీత సాధన 6 మెరుపు (స్వీయకవిత) కె. నరసింహరావు వా అభిమానవచకోష్ కథానిక ఎం. తాతాచారి 6-30 (బి) 6-40 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామసీమ గీతావళి చేక్ మహబూబ్ 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ హాస్య రచయితలు వేదం వెంకటరాయశాస్త్రి (ప్రసంగం) 7-30 వి. రంగనాథరావు 7-45 కన్నడమున వా॥ 8 ఖయాల్ 8-30 నేషనల్ ప్రోగ్రాం 8-50 భజలే 9 ఆంగ్లమున వా॥ 9-15 ఉర్దూలో వా॥ 9-30 రచనాప్రభేధన్ (సంగీత రూపకం) కమలా రాఘవన్ పుష్ప విశ్వనాథన్ 10-30 ప్రసారం సమాప్తి.

కావలెను

అమృదాలవలస, పాలకొండ (శ్రీకాకుళముజిల్లా) లలో మా ఆంధ్ర దైనిక, సచిత్ర వార, భారతి మాసపత్రికలను తమ స్వంతబాధ్యతపై విక్రయించుటకు పనుర్దులగు ఏజంట్లు కావలెను. కమీషను ధరావత్తు కట్టగలవారు వెంటనే వివరములకు వ్రాయగోరుచున్నాము.

* * *

ప్రకటన

గుడ్లవల్లేరులో (కృష్ణా జిల్లా) మా ఆంధ్ర దైనిక, సచిత్రవార, భారతి మాసపత్రికలను వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు శ్రీ A. గోపాలకృష్ణయ్యగారి స్థానే శ్రీ కనక మేడల శ్రీరాములు గార్కి తే 16-7-54 మీద లు మాయేజంటుగా నియమించడమైనది.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

క్రీడారంగం

పాకిస్థాన్‌లో ఇండియా క్రికెట్ జట్టు పర్యటన

కరాచీ ఆహ్వానానికి సమ్మతి

కలకత్తా, జూలై 18: ఈ వచ్చే శీతాకాలంలో పాకిస్థాన్‌లో పర్యటించుటానికి ఒక క్రికెట్ జట్టును పంపవలసిందని పాక్ క్రికెట్ బోర్డు చేసిన ఆహ్వానాన్ని భారత క్రికెట్ బోర్డు నేడు ఆమోదించింది. ఎస్. బార్నర్జీ నాయకత్వాన అనధికారజట్టు నొకదానిని తీసుకుని వస్తానని ఎ. బార్లో చేసిన ప్రతిపాదన తిరస్కరించబడ్డది.

గత సం॥ ఇండియాలో బ్రిటిష్ ఓవర్సీస్ జట్టు పర్యటించిన సందర్భంలో సమ్మతించి, ఇంకనుంచీ వీలయినంత వరకూ అధికారజట్లనే ఆహ్వానించాలనీ, చాలా పేరుపొందినవాళ్లు ఉంటే నేతప్ప అనధికారజట్లను ఆహ్వానించకూడదనీ భారతక్రికెట్ బోర్డు తీర్మానించింది.

వెయిట్ లిఫ్టింగ్‌లో కొత్త ప్రపంచ రికార్డు

లండన్, జులై 18: బాంటం వెయిట్ తరగతిలో ప్రపంచ వెయిట్ లిఫ్టింగ్ రికార్డును నెలకొల్పిన రష్యన్ యువకుడు వ్లాడిమీర్ బోల్కోవ్ స్క్వాట్ పద్ధతి లిఫ్టింగ్‌లో 218½ పౌన్లు ఎత్తి, తన రికార్డును మించాడు. పాతరికార్డు 217 పౌన్లు.

స్త్రీల 800 మీటర్ల పరుగులో ప్రపంచ రికార్డును నెలకొల్పిన రష్యన్ యువతి మిస్ నీనా ఒత్కాలెంకో యీ వేళ మాస్కో డైనమో స్టేడియంలో కొత్త రికార్డును నెలకొల్పింది. ఆమె యీ దూరాన్ని 2 ని. 8.4 సెకండ్లలో పరుగెత్తింది.

సాయుధబలాల ఫుట్ బాల్ చాంపియన్ షిప్

మద్రాస్, జూలై 17: ఇక్కడ జరుగుతున్న సాయుధబలాల ఫుట్ బాల్ లీగ్ చాంపియన్ షిప్ పోటీలలో నిన్న పదాతిదళ కమాండ్ భారత విమాన దళాన్ని ఒకగోలు తేడాతో ఓడించి (2-1) చాంపియన్ షిప్పును సాధించింది. పదాతిదళ కమాండ్ ఆడిన వాలగు ఆటలలోనూ గెలిచింది.

'ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎమ్. ఎస్‌సి. పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జూలై 19: ఆంధ్ర విశ్వవిద్యాలయం 1954 జూన్‌లో జరిపిన ఎమ్. ఎస్‌సి. డిగ్రీ (కెమికల్ టెక్నాలజీ) పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థుల రిజిస్టర్ నెంబర్లు:

మొదటి తరగతి: 680, 681, 683, 686, 689, 694.

రెండవ తరగతి 677, 678, 679, 682, 684, 685, 687, 691, 692, 693, 695.

మదరాసు ధరలు

మదరాసు, జూలై 19.

బంగారు-వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-కి ఎడ్వర్డుబొమ్మ సీల్సుటాప్సులో పవర్ రు. 57-12-0

పెట్టాబంగారం తులం రు. 86-0-0

మూస బంగారు రు. 84-10-0

పీమరెండి తులం 100కి రెడి రు. 156-8-0

చిల్లర ధర రు. 1-10-0

పేరుకళగ

(561 పౌ॥ 1-కి ఎప్పుకోస్తా గిడ్డంగులు మెషిన్-సీల్సుటాప్సులో పవర్) రు. 141-144-0-0

పేరుకళగనూనె ఎప్పు పెల్లర్ బిలో 3% (500పా.) రెడి చిల్లరధర రు. 269-8-0

టెంకాయనూనె (37½ పౌనులు)

అంబుమూర్కు రు. 29-8-9

ఎం. ఎస్. బ్రాండ్ జుబ్బా 29-8-9

రాజా బ్రాండ్ రు. 28-12-9

పందదార

ఫాగోస్సా (224 పౌ॥) 84-8-9

ప్యాకీ (2 అందరు) 85-0-9

జపాన్ (66 పౌ॥) 34-12-9

బొంబాయిమార్కెట్

బొంబాయి, జూలై 19: ఇవాళ బొంబాయి వెండి బంగారు మార్కెట్ వెండి (100 తు.) 154-14-0

బంగారం (1 తు.) 84-14-0

పౌండ్ 57-2-0

కలకత్తా మార్కెట్ ధరలు: 152-8-0 84-2-0; 57-0-0.

'ఇండోచైనా సమస్యపై జరిగే ఒప్పందాన్ని అమెరికా గౌరవిస్తుంది'

—జెనీవా సభలో బెడెల్ స్మిత్ హామీ

జెనీవా, జులై 18 ఇండోచైనా యుద్ధవిరమణ సమస్యపై జెనీవా సమావేశంలో కుదిరే ఒప్పందాన్ని భంగపరచటానికి అమెరికా ఎట్టిపర్యవసానా తీసుకోదనీ, అమెరికా నేడు జెనీవా రహస్య సమావేశంలో హామీ ఇచ్చినట్లు అభిజ్ఞవర్గాలు తెలియజేస్తున్నారు. అమెరికా ఉపవిదేశాంగ మంత్రి బెడెల్ స్మిత్ ఈ హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది.

తాను గౌరవించగల ఒప్పందం ఏదయినా కుదిరితే, దానిని భంగపరచటానికి ఏ విధంగాను ప్రయత్నించేది లేదని అమెరికా తనకుతానే ఒంటరిగా ఒక ప్రకటన చేస్తుందని బెడెల్ స్మిత్ తెలియజేశారు. ఈ ప్రకటన చేయటం సమితి నియమావళికి అనుగుణమేనని ఆయన అన్నారు. సమితి నియమావళిలో 2 వ సూత్రంలో వాలుగోపేరానుబట్టి ఈ ప్రకటన అమెరికా ఆ పని చేస్తుందని ఆయన వివరించారు.

2 వ సూత్రంలోని 4 వ పేరా ఈ విధంగా ఉన్నది: "ఏ దేశపు స్వాతంత్ర్యాన్నికి కానీ, ప్రాంతీయ ఐక్యతకు కానీ భంగం కలిగించేట్లుగా సమితి సభ్యులు చర్యలు తీసుకోరాదు. మరే విధంగానూ సమితి ఉద్దేశాలకు భంగం కలిగించేట్లు ప్రవర్తించరాదు."

జెనీవా సమావేశంలో మొదటి నుంచీ గౌరవప్రదమయిన ఒప్పందాన్ని సాధించటానికే అమెరికా కృషిచేసిందనీ, వివాదంతో ముఖ్య సంబంధంగల పక్షాల మీద తన అభిప్రాయాలను రుద్దాలని అమెరికా ఎన్నడూ ప్రయత్నించలేదనీ, యుద్ధవిరమణకు ఇక్కడ కుదిరిన ఒప్పందాన్ని ఉల్లంఘించటానికి జరిగే ప్రయత్నాలను అమెరికా అరికడుతుందనీ ఆయన అన్నారట.

ఒప్పందం కుదుర్చుకోనటమో, రాజీనామా ఇవ్వటమో అని శపథంచేసిన ఫ్రెంచిప్రధాని గడువు ఇంకా 56 గంటలు ఉందనగా, బెడెల్ స్మిత్ యీ పరిమిత హామీఇవ్వటం జరిగింది.

వీట్నాం హెచ్చరిక

నేటి రహస్యసమావేశంలో వీట్నాం విదేశాంగమంత్రి త్రాన్‌వాన్‌దో మాట్లాడుతూ ప్రస్తుత సంప్రదింపులను నిరసించారు. ఇవి వీట్నాం విభజనకే దారితీస్తున్నవనీ, కాబట్టి తా మింక ఈ సంప్రదింపులనుంచి వైదొలగవలసి వుంటుందనీ హెచ్చరించినట్లు తెలుస్తున్నది. ఈ సమావేశంలో వీట్నాం ఐక్యతకూ, స్వాతంత్ర్యానికీ ప్రాధాన్యత ఇస్తున్నట్లే కనిపించదనీ, ఇంక సంప్రదింపులు కొనసాగించే విషయమై తమ ప్రభుత్వంతో సంప్రదించవలసి వున్నదనీ, ఆ తరవాత మళ్ళీ ఒక ప్రకటన చేయగలననీ ఆయన తెలియజేశారు.

అయితే ఆయన తరవాత ఈడెన్‌ను విడిగా కలుసుకుని, సంప్రదింపులను తాను నిరసిస్తున్నప్పటికీ ఏమయిన పరిష్కారం కుదిరితే దానిని గురించి తాను ఆలోచించగలమని చెప్పినట్లు తెలుస్తున్నది. ఈ మాట సమావేశంలోనే ఎందుకు చెప్పలేదని ఈడెన్ అడగ్గా, తనకు అవకాశం దొరకలేదని అన్నారట.

త్రాన్‌వాన్‌దో యీవేళ అమెరికా ఉపవిదేశాంగమంత్రి బెడెల్ స్మిత్‌ని కూడా విడిగా కలుసుకున్నారు. దేశవిభజన గురించి జరుపుతున్న సంప్రదింపుల విషయమై ఫ్రాన్స్ తమకు వివరాలు తెలియజేయటంలేదని ఆరోపించినట్లు తెలుస్తున్నది.

చైనా సందేహాలు: ఈడెన్ హామీ

నేడు చైనాప్రధాని చౌ ఎన్ లై మెండీస్ ఫ్రాన్స్‌ను కలుసుకుని ఆగ్నేయాసియా ఒప్పందానికి పశ్చిమ రాజ్యాలు చేస్తున్న సన్నాహాలకు ఆందోళన వెల్లడించారు. అయితే, బ్రిటిష్, ఫ్రెంచి విదేశాంగమంత్రులు ఆయనకు ఒక హామీఇచ్చారట. ఇండోచైనా రాజ్యాలయిన వీట్నాం, లావోస్, కాంబోడియాలను ఎటువంటి రక్షణ ఒప్పందంలోకీ తీసుకునివచ్చేందుకు తాము ప్రయత్నించేది లేదని వారు చెప్పినట్లు తెలుస్తున్నది.

ఏలూరుపాడు హత్య కేసులో ఒక ముద్దాయికి మరణశిక్ష

—సెషన్స్ జడ్జి తీర్పు

భీమవరం, జూలై 17: భీమవరం తాలూకా ఏలూరుపాడుగ్రామంలో సాక్షిసన్ హత్య కేసులో యాళ్ళ సంజీవరావు, గూడపాటి పరదేశి, గూడపాటి జీవానందం, యాళ్ళ జక్రయ్య, యాళ్ళ జాన్, యాళ్ళ మాణిక్యం, యాళ్ళ సువర్ణాబాయ్, యాళ్ళ జేమ్సులకు శిక్షలు విధిస్తూ 15 వ తేదిన పశ్చిమ గోదావరి సెషన్సుజడ్జి శ్రీ వి. నాగిరెడ్డిగారు తీర్పు ఇచ్చారు.

గూడపాటి పరదేశికి ఉరిశిక్ష వేయబడింది. 1 వ ముద్దాయికి 1½ సంవత్సరాల కఠినశిక్ష పడింది. 3 వ ముద్దాయికి ఒక యేడాది కఠినశిక్ష పడింది. 4 వ ముద్దాయికి 2 ఏళ్ల కఠిన శిక్ష పడింది. 5, 6 ముద్దాయిలకు చెరి 1½ ఏళ్ల శిక్ష పడింది. 7, 8 ముద్దాయిలకు చెరి ఒక ఏడాది శిక్ష పడ విధించబడ్డింది. (స్వ. వి.)

పశ్చిమ గోదావరి జిల్లా వరద బాధితుల సహాయ సంఘం

భీమవరం, జూలై 16: పశ్చిమ గోదావరి జిల్లాలో ఇటీవల సంభవించిన అతివృష్టి వరదలకు గురియైన బాధితుల సమావేశం ఈ నెల 15 వ తేదీ తాడేపల్లిగూడెం తాలూకా బాదంపూడి గ్రామంలో డాక్టరు వంకిన రామదాసుగారి అధ్యక్షతన జరిగింది.

జులై 9, 10 తేదీలలో విపరీతంగా కురిసిన వర్షాలవల్ల పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏలూరు, తాడేపల్లిగూడెం తాలూకాలలో పైరుకు జరిగిన నష్టాలు, ప్రజలకు కలిగిన కష్టాలను వివరిస్తూ పలువురు సభలో వుపన్యసించారు. వరద బాధితులకు వెంటనే తోడ్పడడానికిగాను ఒక కమిటీని ఏర్పాటు చెయ్యాలనీ ఆ కమిటీ వరద ప్రాంతాలను పరిశీలించి, పరిస్థితిని నివేదికను తయారు చెయ్యాలనీ, ప్రభుత్వంవలన వరద బాధితులకు తగు సహాయం తక్షణమే లభింప చెయ్యాలనీ తీర్మానించారు.

ఈ క్రింది వారితో పశ్చిమ గోదావరి జిల్లా వరదబాధ నివారణ కమిటీని స్థాపించారు. శాసన సభ్యుడు శ్రీ చింతలపాటి వరప్రసాదమూర్తిరాజు అధ్యక్షుడు, తిమ్మలపల్లి సత్యనారాయణమూర్తి ఉపాధ్యక్షుడు, ఉరిటి రామయ్య కార్యదర్శి, అల్లం మాణిక్యాలరావు సహాయ కార్యదర్శి, వైకుంఠం అప్పారావుగారు ఆఫీసు కార్యదర్శి, సభ్యులు డాక్టరు తేతలి సత్యనారాయణమూర్తి, వంకిన రామదాసు, శ్రీ వెలగల దానిరెడ్డి, పరిపల్లి సుబ్బారాజు, పెమ్మరాజు బాపిరాజు, సుంకపల్లి రామచంద్రరావు, చలంచర్ల సత్యనారాయణ, కడియాల గోపాలరావు, తాడేపల్లి ముసలయ్య, భద్రాచలం గారలు.

ఈ కమిటీ ఆఫీసు తాడేపల్లిగూడెం తాలూకా కాంగ్రెసు భవనములో ఏర్పాటు చెయ్యాలని తీర్మానించారు.

వరద బాధితుల వివరములు, పడిపోయిన ఇండ్లు, పెడిపోయిన పెర్లు, మేటలు వేసిన పొలాలు, కాలువలు, చెరువులకు పడిన గండ్లు ప్రభుత్వము చేయవలసిన తక్షణ సహాయం మొదలయిన పూర్తి భోగట్టా అంతా "శ్రీ ఉరిటి రామయ్య, కార్యదర్శి పశ్చిమ గోదావరిజిల్లా వరద బాధ నివారణ కమిటీ, తాడేపల్లి గూడెం" అడ్రసుకు పంపాలి.

ముఖ్య విభేదాలు

ఇంకా పరిష్కారం కాకుండా ఆటంకాలు కలిగిస్తున్న అంశాలివి: 1) వీట్నాంలో యుద్ధవిరమణ హద్దుల నిర్ణయం. (2) వీట్నాంను రాజకీయంగా ఏకంచేసేందుకు ఎన్నికలు ఎట్లా, ఎప్పుడుజరపటం.

పరిష్కారావకాశం

అయితే గడువులోపలే పరిష్కారం కుదరవచ్చుననే జెనీవావర్గాల ఆశిస్తున్నారు. 20 నాటికి ఒప్పందం కుదిరినా కుదరకపోయినా మెండీస్ ఫ్రాన్స్ వెంటనే పారిస్ వెడతారు. 22 న ఆయన ఫ్రెంచి పార్లమెంటుకు ఫలితం వివరించి చెప్పవలసివున్నది.

ఇప్పుడు జెనీవా సమావేశం ఇండోచైనాలో శాంతిని పాధించగల అవకాశాలు కనిపిస్తున్నదని మాస్కో రేడియో నేడు ప్రకటించింది. ఇజ్వెస్తియా పత్రికకూడా, జెనీవా సమావేశం అమెరికా వ్యతిరేకిస్తున్నప్పటికీ సత్ఫలితాలను సాధించినట్లు తెలియజేసింది.

ఇండోచైనా సమావేశం ఫలిస్తుందని నెహ్రూ ఆశాభావం

న్యూఢిల్లీ, జులై 18: భారతప్రధాని నెహ్రూ నేడిక్కడ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో మాటలాడుతూ, ఇండోచైనా సమస్యపై జెనీవాలో జరుగుతున్న సంప్రదింపులు జయప్రదం కావలవన్న ఆశను వెల్లడించారు. అయితే ఉభయపక్షాలూ ఒప్పందం కోసం తమ వైఖరిని కొంతవరకూ మార్చుకోవలసి వుంటుందని గుర్తించినప్పుడే, సంప్రదింపులు జయప్రదం కావలవని అన్నారు.

ఆయన అంతర్జాతీయ పరిస్థితులను సమీక్షిస్తూ, సింధువది నీటి పంపకం తగాదా భాఎన్‌లేతో తాను జరిపిన సంప్రదింపులు మొదలైన విషయాలను వివరించారు.

ఫ్రెంచి పత్రికల ఆశాభావం

పారిస్, జులై 19: నేడు ఫ్రాన్సులోని వివిధపక్షాల పత్రికలూ కూడా ఇండో-చైనాపై రేపటికి ఒప్పందం కుదిరి తీరుతుందన్న నమ్మకాన్ని వెల్లడించినవి. వాను పత్రిక ఫ్రాంక్ తీర్పు దాదాపుగా ఒప్పందం కుదిరిపోయిందని వ్రాసింది.

ఉత్తరప్రదేశ్‌లో నీటి తీరువు హెచ్చింపుపై నిష్పాక్షిక విచారణ

అవసరమని ఆచార్య కృపలానీ వాదన

వాగపూరు, జులై 18: ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం నీటి తీరువను హెచ్చించటం ప్రజాస్వామ్య విరుద్ధమనీ, దాని నెదుర్కొనేమార్గం సత్యాగ్రహమేనని ఆచార్య కృపలానీ ఇవ్వాళ ఇక్కడ రామమనోహర్‌లోహియా అరెస్టుకు అసమ్మతి తెలిపేందుకు జరిగిన సభలో ఉపన్యసిస్తూ అన్నారు. ఈ హెచ్చింపు సమంజసమేనా పరిశీలించేందుకు ఒక సంఘాన్ని నియమించాలనీ, వారు ఒక నిర్ణయం చేసేవరకూ పన్నులను ఈ రేటున వసూలు చేయరాదనీ, వారు చేసే నిర్ణయానికి తమ పార్టీ కట్టుబడి వుంటుందనీకూడా కృపలానీ అన్నారు. కౌలవలను తవ్వటం ప్రజా ధనంతో జరుగుతున్నది. కనుక పన్నుల విధింపు లేఖర్చును కూడదీయటానికీ, వాటిని సక్రమ స్థితిలో వుంచటానికీ వలసిన మేరకే వుండాలి. అది న్యాయం. ఇప్పుడు ఆహార పదార్థాల ధరలు పడిపోతుండగా ఈరేట్లు పెంచటం ఎందుకో అర్థం కావటంలేదు. ఇట్లా పెంచటం వల్ల రైతులు దాదాపు దరిద్రులయి కౌలవ నీటిని వాడుకోవటంలేదు. అదంతా వృథాఅయిపోతోంది అని ఆయన అన్నారు.

లోహియా అరెస్టుకు అసమ్మతి తెలుపుతూ బొంబాయిలో పలుచోట్ల అహమ్మదాబాదు, బరోడా, లక్నో, పూనా, ఇండోర్‌లలోనూ కూడా సభలుజరిగాయి. అన్ని సభలలోనూ స్థానిక ప్ర. సో. పార్టీ నాయకులు రైతులకుజరిగిన అన్యాయాన్ని ప్రాచుర్యానికి తెచ్చేందుకే ఉత్తరప్రదేశ్‌లో తమపార్టీ శాంతియుత సత్యాగ్రహం ప్రారంభించిందనీ, రాష్ట్ర ప్రభుత్వం దమననీతి నవలంబించటం గర్హనీయమనీ ఉపన్యాసాలు చేశారు.

లక్నోలో ఒకడజనుమంది సమాజవాది యువక సభ్యవారు రాష్ట్ర హోం మంత్రి సంపూర్ణానంద్ యింటిముందు ఆయన పదవినుంచి తప్పుకోవాలనీ, ప్రత్యేకాధికారాల చట్టాన్ని ఉపసంహరించాలనీ కేకలువేసూ ప్రదర్శనం జరిపారు. ఈ నినాదాలుచేస్తూ ఆయన ఇంటిముందు 2 గంటలసేపు ధైర్నా యించారు. ఒకసారి లోనికిపోయి ప్రయత్నించగా కాపలావాళ్లు తిరగ్గొట్టివేశారు.

మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం

తిరుపతి సభలో లచ్చన్నగారి సూచన

తిరుపతి, జులై 18: చంద్రగిరి కృషికార్ లోక్ పార్టీ యూజమాన్యాన పి. రాజగోపాల్ నాయుడుగారి అధ్యక్షతన నిన్న సాయంకాలం జరిగిన బహిరంగసభలో శాసనసభ కృషిక్ పార్టీనాయకుడు శ్రీ గొల్లలచ్చన్నగారిని ఒకరు అడిగిన ప్రశ్నకు జవాబుగా తాను జైలుకు వెళ్ళకుండా వుండే పక్షంలో ఈసారి జరుగనున్న శాసన సభాసమావేశంలో మంత్రివర్గంపై అవిశ్వాసతీర్మానం ప్రతిపాదించుతానని లచ్చన్నగారు అన్నారు.

సభా ప్రారంభంలో శ్రీలచ్చన్నగారిని రాజగోపాల్ నాయుడుగారు సభికులకు పరిచయంచేశారు. ఆ తరువాత లచ్చన్నగారు ప్రసంగిస్తూ మద్యనిషేధ విధానం విఫలమయిందనీ దానికారణంగా అటు అధికారులలోనూ, ఇటు ప్రజలలోనూ అవినీతి ప్రబలిందన్నారు. ఆయన ఇంకా యిలా ఉపన్యసించారు:

"మాజీగీతపనివారి స్థితిగతులు దుర్భరంగావున్నయ్. వారికి సహాయపడితే తప్ప వారు చోరులుగా మారిపోయే ప్రమాదం ఉన్నది. తాటిచెట్ల ఇజారాదారులూ, కల్లు వాణిజ్యంలో శ్రద్ధాసక్తులుగలవారూ ఈ మద్యనిషేధచట్ట ఉల్లంఘనోద్యమం ప్రారంభించారనడం అర్థరహితం. మద్యనిషేధం విఫలమయిందని ప్రభుత్వమూ, మంత్రులూ అనేకసారు అంగీకరించారు. ఈ ఉద్యమంగురించి ఇట్టి అనవసర ఆరోపణలను కాంగ్రెసువారు మాత్రమే చేస్తున్నారు. ఇట్టి పరిస్థితులలో మద్యనిషేధ చట్టంలోని లోపాలను సవరించి అది బాగా అమలుజరిగే యేర్పాటు చేస్తామని ప్రభుత్వం వాదించడంలో అర్థం లేదు. మద్యనిషేధచట్టాన్ని రూపొందించినవాడూ, గొప్ప పరిపాలనా నిర్వహణదక్షుడూ అయిన రాజగోపాలాచారిగారే ఈ చట్టాన్ని సక్రమంగా అమలు జరిపించలేకపోతే, ఇక ప్రస్తుత ఆంధ్ర మంత్రివర్గంవారు ఈ చట్టాన్ని జయప్రదంగా అమలు జరిపిస్తారని ఆశించడం పొరపాటు. కనుక ఆంధ్ర శాసనసభ చెప్పినతీర్పు ననుసరించి మద్యనిషేధాన్ని పూర్తిగా రద్దు చేయడమే ప్రస్తుతం మంత్రివర్గం చేయవలసివుని. శాసనసభ చేసినతీర్మానం కేవలం సిఫార్సుమాత్రమేనని, అది అనధికార తీర్మానమనీ వాదించడం, బాధ్యతగల మంత్రులు చేయవలసిన పనికాదు. సాధారణంగా అనధికార వ్యవహారాల పరిశీలన జరిగే గురువారం నాడు రామమూర్తికమిటీ సిఫార్సులను శాసనసభ పరిశీలించినా, ఆరోజు అధికార వ్యవహారాల పరిశీలన దినంగా పరిగణించబడుతుందని బుధవారం సాయింకాలం శాసనసభ స్పీకరు ద్వారా ముఖ్యమంత్రి అసెంబ్లీకి తెలియచేశారు. మద్యనిషేధ చట్ట ఉల్లంఘనోద్యమంలో పాల్గొంటున్నవారికి కఠినమైన శిక్షలు విధించుతున్నారు. మాజీ గీతపనివారు పాగిస్తున్న ఈ వుద్యమానికి శాయశక్తులా సహాయపడవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. యీ ఉద్యమంలో చేరేవారిని భయపెట్టడానికే ఇట్టి కఠిన శిక్షలు విధిస్తున్నారు. యీ ఉద్యమాన్ని అణచివెయ్యాలన్న శ్రద్ధ ప్రభుత్వానికి ఉంటే, ఉద్యమాన్ని ప్రారంభించినేను పెద్ద నేరస్థుణ్ణి. కనుక నన్ను అరెస్టు చెయ్యరా దాకా? నన్ను అరెస్టు చేస్తే ఆంధ్రలో పెద్ద విప్లవం వస్తుందనే, ఇక తాను ఒక్క నిమిషంకూడా అధికారంలో ఉండే అవకాశం ఉండదనీ ప్రభుత్వం భయపడుతున్నది."

ప్రస్తుతం సాగిస్తున్న యీ పనులకు బదులుగా ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించరాదా అని సభలో ఒకరు ప్రశ్నించగా, తాను జైలుకు పోకుండాబయటనేఉన్నట్లయితే, ఇతర రాజకీయపార్టీలతో నిమిత్తంలేకుండా యీసారి జరుగనున్న శాసనసభా సమావేశంలో ప్రభుత్వంపై తాను అవిశ్వాసతీర్మానం ప్రతిపాదించనున్నానని లచ్చన్నగారు జవాబుచెప్పారు.



జలుపు నరాపరి మి ఎముకలునుండి ఉత్పత్తియగు నొప్పిని పెయిన్ కిల్లర్ సుసక్రమంగా నివారించినట్లు నాదలన్నిటిని పూర్తిగ పోగొట్టును.
మరియు
జలుపు, నీరసము, కడుపులోని నొప్పి, పండ్ల నొప్పి మొదలగు బాధలు
ఒక బాటలు ఏ మంచి దుకాణంలో నైన కొనండి

బళ్లారి జిల్లాబోర్డు సిబ్బంది తగ్గింపు: 21 మందికి ఉద్వాసన

(స్వకీయ విలేఖరి)

బళ్లారి, జులై 16: బళ్లారిజిల్లాబోర్డు సిబ్బందిలో 21మందిని తీసివేసినట్లుగా మైసూరుప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది. వీరిలో ముగ్గురు సూపరింటెండెంటులు. 5 గురు సూపర్వైజరులు, 5 మంది ఆపెండరులు, 8 మంది జవానులు ఉన్నారు. వీరిలో చాలాకాలము సర్వీసుచేసినవారుకూడా ఉన్నారు.

మైసూరు జిల్లాబోర్డులలో తక్కువ సిబ్బందిఉన్నందున బళ్లారి జిల్లాబోర్డులోకూడా అదేవిధంగా వుంచాలని ఈ చర్య తీసుకొన్నట్లు తెలుస్తున్నది.

బళ్లారిబోర్డులో 700 మంది ఉపాధ్యాయులుఉన్నారు. మైసూరుబోర్డులలో ప్రాథమిక పాఠశాలలే లేవు. ఇంకా ఇతర విషయాలలోకూడా చాలా తేడా ఉన్నది. బళ్లారిని విభజించి నప్పుడు పనము సిబ్బందిని ఆంధ్రకు చేర్చేవారు. బళ్లారిలో మిగిలినవారిలోనే ఈ తగ్గింపు వచ్చింది. ఈ విషయంలో తిరిగి పరిశీలన చేయవలసిందిగా ప్రయత్నాలు జరుగుచున్నవని తెలియవచ్చింది.

తుంగభద్ర ప్రాజెక్టు 'స్పెషల్ కలెక్టర్'

మద్రాసు, జులై 19: తుంగభద్ర ప్రాజెక్టు 'స్పెషల్ ఆఫీసరు' స్థానే 'స్పెషల్ కలెక్టరు' అనే పదవి ఏర్పాటుకు ఆంధ్ర ప్రభుత్వంవారు అంగీకరించారు.

హైదరాబాద్ రెవెన్యూమంత్రివద్దకు మల్కాపురం రైతులయాత్ర

హైదరాబాదు, జులై 18: స్థానిక అధికారులచే భూములు నుంచి తొలగింపబడిన బాధితులు 1600 మంది మల్కాపురం గ్రామరైతులు తమ కష్టనిష్ఠురాలనుగోరును రెవిన్యూమంత్రికి చెప్పుకోవడానికై పరాపరిని కాలినడకన బయలుదేరి ఇవాళ ఇక్కడికి వచ్చారు. మల్కాపురం ఇక్కడికి 24 మైళ్ళ దూరాన నల్గొండ జిల్లాలో ఉంది.

మైలు పొడవు ఈ ఊరేగింపులో స్త్రీలూ పిల్లపాపలూ కూడ ఉన్నారు. వీరిలో ఎడ్లబండ్లూకూడ ఉన్నాయి. వారిలో ఎడ్లభత్యానికై బండ్లు నిండా గడ్డివేసుకొని వచ్చారు.

ఈ రైత